



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక · PEN POWER TELUGU DAILY · ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 | సంచిక : 208 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | గురువారం 3 ఏప్రిల్ 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda

## గచ్చిబౌలి భూముల్లో పనులు ఆపండి



- 400 ఎకరాల భూమిపై తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశాలు
- కంచ గచ్చిబౌలి భూమి వ్యవహారంపై హైకోర్టులో వాదనలు
- (ఏప్రిల్ 3) వరకు పనులు ఆపివేయాలన్న హైకోర్టు
- తదుపరి విచారణను వాయిదా వేసిన హైకోర్టు

వివరాలు 2లో..




# మోడీజీ.. మిమ్మల్ని తెలంగాణ గల్లీలకు రప్పిస్తాం

**42% రిజర్వేషన్లకు పర్మిషన్ ఇవ్వాలె...**


- లేకుంటే ఈ ఉద్యమం నిప్పు రవ్వై దేశమంతా పాకుతది
- పరేడ్ గ్రౌండ్లో 10 లక్షల మందితో సభ పెడ్తం
- మేం మీ గుజరాత్ లో అమలు చేయమంటలేం
- ఢిల్లీలో కుర్చీ అడగలే.. ఎర్రకోటపై జెండా ఎగరేస్తమనలే తెలంగాణలో అమలు చేసుకుంటమంటున్నం
- మా డిమాండ్కు దిగి రావాలె.. లేదా సీటు దిగిపోవాలె
- లేకుంటే మీరెట్లా అధికారంలో ఉంటరో చూస్తం ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశ రాజధాని హస్తిన వేదికగా 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లుపై గర్జించారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర జరిగిన బీసీ పోరు గర్జనలో మాట్లాడిన సీఎం.. ప్రధాని మోడీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బడుగు, బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపిస్తే.. ఎందుకు ఆమోదించటం లేదని.. ఎందుకు అనుమతి ఇవ్వటం లేదని నేరుగానే ప్రశ్నించారు. బీసీ ప్రధానిగా చెప్పుకునే మోడీకి.. బీసీల ఆత్మ గౌరవం కనిపించటం లేదా అంటూ సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు.తెలంగాణ రాష్ట్రం నుంచి బీసీ గర్జన మొదలైందని.. ఇది ధర్మ యుద్ధం అని.. ఇక నుంచి మేం ఢిల్లీకి వచ్చేది లేదని.. మోడీనే తెలంగాణ గల్లీ గల్లీకి రప్పిస్తాం అంటూ ప్రశ్నించారు సీఎం రేవంత్ రెడ్డి. పార్లమెంట్ లో బలం లేకపోయినా.. రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తీసుకొచ్చారు.. ఆర్టికల్ 370 బిల్లు తీసుకొచ్చారు.. ఇప్పుడు వక్ఫ్ బిల్లు తీసుకొస్తున్నారు.. ఈ బిల్లులన్నింటికీ బీజేపీకి బలం లేకపోయినా తీసుకొచ్చారని.. అలాంటిది తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు విషయంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారని ప్రశ్నించారు సీఎం రేవంత్ రెడ్డి.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం.. బీసీ పోరు గర్జనకు దేశంలోని 16 పార్టీలు మద్దతు ప్రకటిస్తున్నాయని.. కాంగ్రెస్ వంద మందికి పైగా ఎంపీల మద్దతు ఇస్తున్నా.. పార్లమెంట్ లో ఎందుకు ఆమోదించటం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లుకు.. మోడీ ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోతే.. ఇది దేశ వ్యాప్తంగా ఉద్యమంగా రాజుకుంటుందని హెచ్చరించారు సీఎం రేవంత్ రెడ్డి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వంలోని తండ్రీ, కొడుకుల ఉద్యోగాలు ఊడగొట్టి.. తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు

వివరాలు 2లో..

## కంచె గచ్చిబౌలి భూములపై నివేదికివ్వండి..

### తెలంగాణకు కేంద్రం ఆదేశం




- కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై స్పందించిన కేంద్ర ప్రభుత్వం
- కోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకొని ముందుకు వెళ్లాలన్న కేంద్రం
- అటవీ చట్టానికి లోబడి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశం
- వాస్తవ నివేదిక వివరాలను, తీసుకున్న చర్యలను నివేదిక రూపంలో ఇవ్వాలన్న కేంద్రం

వివరాలు 2లో..

## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబు...

### సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు



- ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా నాగబాబు ఏకగ్రీవం
- నాగబాబుతో ప్రమాణ స్వీకారం చేయించిన మండలి ఛైర్మన్ మోషేన్ రాజు
- సతీసమేతంగా చంద్రబాబును కలిసిన నాగబాబు

వివరాలు 2లో..

## లోక్‌సభలో వక్ఫ్ బిల్లుపై వాడీవేడిగా చర్చ...

### విపక్షాలకు దీటుగా బదులిచ్చిన అమిత్ షా



- లోక్ సభలో వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టిన కేంద్రం
- చర్చకు అనుమతి ఇచ్చిన స్పీకర్ ఓం బిర్లా
- విపక్షాల అభ్యంతరాలు

వివరాలు 2లో..

పెన్ పవర్ డెస్క్: వక్ఫ్ చట్ట సవరణ బిల్లు-2025ను కేంద్ర ప్రభుత్వం లోక్ సభలో ప్రవేశపెట్టింది. ఈ కీలక బిల్లుపై లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా సభలో చర్చకు అనుమతించారు. విపక్ష సభ్యుల అభ్యంతరాలు... కేంద్ర హెూంమంత్రి అమిత్ షా దీటైన సమాధానాలు...

## లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లు...

### విపక్షాలపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కీలక వ్యాఖ్యలు



- వక్ఫ్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన మంత్రి కిరణ్ రిజిజు
- బిల్లులో లేని అంశాలను లేవనెత్తి ప్రజలను విపక్షాలు తప్పుదోవ పట్టించాయన్న మంత్రి
- మైనారిటీల్లో అనవసర భయాలను సృష్టిస్తున్నారని మండిపాటు

**హైదరాబాద్ పెన్ పవర్:**వివాదస్పద వక్ఫ్ (సవరణ) బిల్లు ఎట్టకేలకు లోక్‌సభ ముందుకు వచ్చిం ది. విపక్షాల నిరసనల నడుమ బుధవారం మధ్యాహ్నం కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం

వివరాలు 2లో..

## ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పొడిగింపు

- రాయితీ గడువును ఈ నెలాఖరు వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు
- నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్ల రిజిస్ట్రేషన్‌కు అవకాశం
- ఎల్ఆర్ఎస్ రుసుమును 25 శాతం రాయితీతో చెల్లించేందుకు అవకాశం

వివరాలు 2లో..




## తప్పుడు ప్రచారాలు చేస్తే సహించను...

# రెడ్ బుక్ లోకి ఎక్కిస్తా

- సీబీఎన్ పీ4 విధానానికి రిలయన్స్ సీబీజీ ప్లాంట్లతో నాంది అన్న మంత్రి
- అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ సింగిల్ టార్గెట్‌గా వెల్లడి
- కనిగిరి ప్రాంతంలోనే 50 సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామన్న లోకేశ్
- త్వరలోనే కనిగిరి ట్రిపుల్ ఐటీకి శంకుస్థాపన చేస్తామని వ్యాఖ్య
- రిలయన్స్ సీబీజీ ప్లాంట్లతో 2.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలన్న మంత్రి

వివరాలు 2లో..



## శ్రీవారిని దర్శించుకున్న ముఖేశ్ అంబానీ తనయుడు ఆకాశ్

- వీఐపీ విరామ సమయంలో స్వామి వారిని దర్శించుకున్న ఆకాశ్ అంబానీ
- దర్శనం అనంతరం వేదాశీర్వచనం అందించిన అర్చకులు
- గోపూజ చేసి గోమాతకు దాణా అందించిన ఆకాశ్ అంబానీ



**హైదరాబాద్ పెన్ పవర్:**కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ పెద్ద కుమారుడు ఆకాశ్ అంబానీ దర్శించుకున్నారు. ఈరోజు ఉదయం వీఐపీ విరామ సమయంలో ఆయన స్వామి వారిని దర్శించుకున్నారు

వివరాలు 2లో..

## హెచ్‌సీయూలో తీవ్ర ఉద్రిక్తత.. పోలీసుల లాఠీఛార్జ్..!



**హైదరాబాద్ పెన్ పవర్:**కంచ గచ్చిబౌలి భూముల వివాదం నేపథ్యంలో హైదరా బాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) వద్ద విద్యార్థులు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై హెచ్‌సీయూ విద్యార్థులు పోరుబాట కొనసాగిస్తున్నారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ వారు నిరసనలు తెలుపుతున్నారు. అయితే, బుధవారం ఉదయం హెచ్‌సీయూ క్యాంపస్‌ను వేలాది మంది పోలీసులు చుట్టుముట్టారు. క్యాంపస్ చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేసి, వర్సిటీ లోపలికి

వివరాలు 2లో..

## 400 ఎకరాలను ధ్వంసం చేస్తుంటే హైడ్రా, రంగనాథ్ ఎక్కడ?

- కేసీఆర్ హరిత హారం చేస్తుంటే కాంగ్రెస్ హరిత సంహారం చేస్తోందని ఆగ్రహం
- విద్యార్థులు న్యాయం కోసం పోరాటం చేస్తున్నారన్న జగదీశ్ రెడ్డి
- బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే అడ్డుకోవచ్చని స్పష్టీకరణ



**హైదరాబాద్ పెన్ పవర్:**కంచ గచ్చిబౌలి ప్రాంతంలోని 400 ఎకరాల భూమిని ప్రభుత్వం ధ్వంసం చేస్తుంటే హైడ్రా, కమిషనర్ రంగనాథ్ ఎక్కడకు వెళ్లారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు. హెచ్‌సీయూ పరిధిలో మూడు చెరువులు

వివరాలు 2లో..

## క్షీణించిన లాలూ ప్రసాద్ యాదవ్ ఆరోగ్యం

- హై బ్లడ్ షుగర్ తో బాధపడుతున్న లాలూ
- ఉదయం ఆరోగ్యం విషమించినట్టు వార్తలు
- పాట్నాలోనే ఓ ఆసుపత్రిలో చేరిన వైనం

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ ఆరోగ్య పరిస్థితి ఈ ఉదయం క్షీణించడంతో వైద్య పరీక్షలు, చికిత్స కోసం హుటాహుటిన ఢిల్లీకి తరలించాలని భావించారు. అయితే ఆయన ఆరోగ్య పరిస్థితి మరింత దిగజారడంతో ఆయనను పాట్నాలోని పరాస్ ఆసుపత్రిలో చేరారు. లాలూ ప్రసాద్ యాదవ్ గత కొంతకాలంగా హై బ్లడ్ షుగర్ తో బాధపడుతున్నారు. పాట్నాలో సాధారణ వైద్య పరీక్షలు, చికిత్స చేయించారు. అయినప్పటికీ లాలూ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడలేదు. ఇవాళ ఆయన చేతికి బ్యాండేజీ ఉండటం కనిపించింది. 2022లో ఆయన సింగపూర్‌లో కిడ్నీ మార్పిడి చేయించుకున్నారు.

వివరాలు 2లో..



# ఎడిటర్ వ్యూ

## మోడీ రిటైర్మెంట్ చర్చ-రచ్చ

ప్రధాని మోడీ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయ సందర్శన దేశ రాజకీయాల్లో చర్చనీయాశంగా మారింది. బీజేపీ రాజ్యాంగం ప్రకారం 2025 సెప్టెంబర్లో మోడీ ప్రధాని పదవి నుంచి దిగిపోవచ్చని.. ఈ విషయం చెప్పేందుకు ఆయన ఆర్ఎస్ఎస్ పెద్దలను కలిశారని శివసేన ఎంపీ సంజయ్ రౌత్ చేసిన వ్యాఖ్యలు పొలిటికల్ సర్కిల్స్?లో కొత్త చర్చకు తెరలేపాయి. అంతేకాకుండా ఆర్ఎస్ఎస్ మోడీ వారసుడిని ఎంపిక చేసే పనిలో నిమగ్నమైందన్న రౌత్ కామెంట్స్? బీజేపీ వర్గా?ల్లోనూ హాట్ టాపిక్?గా మారాయి. నిజంగానే మోడీ ప్రత్యమ్నాయానికి ఆర్ఎస్ఎస్ కసరత్తు మొదలుపెట్టింది..? అదే నిజం అయితే ఎవరికీ అవకాశం దక్కుతుంది..? అన్న చర్చలు ఊపందుకున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ రిటైర్ అవుతున్నారని ఉద్ధవ్ బాల్ థాకరే నేతృత్వంలోని శివసేన పార్టీ నేత సంజయ్ రౌత్ అన్నారు. "మోడీ సెప్టెంబర్ నెలలో రిటైర్ అవుతున్నారు. అందుకే ఆయన ఈ 10-11 ఏళ్లలో ఎన్నడూ లేనిది కొత్తగా ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. అక్కడే తన రిటైర్మెంట్ ప్లానింగ్ కోసం అప్లికేషన్ పెట్టుకున్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను కలిసి టాటా బైబై చెప్పడానికే మోడీ అక్కడికి వెళ్లారు" అని సంజయ్ అభిప్రాయపడ్డారు. అంతేకాదు... దేశ నాయకత్వంలో, బీజేపి నాయకత్వంలోనూ ఆర్ఎస్ఎస్ కూడా మార్పును కోరుకుంటోంది అని మరో బాంబు పేల్చారు ప్రధానిగా మోదీ సమయం అయిపోయిందని సంజయ్ రౌత్ అన్నారు. ఆర్ఎస్ఎస్ కూడా కేంద్రంలో, బీజేపిలో నాయకత్వ మార్పును కోరుకోవడమే అందుకు కారణంగా ఆయన చెప్పారు. మోదీ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం పర్యటన గురించి సోమవారం ముంబైలో మీడియాతో మాట్లాడుతూ సంజయ్ రౌత్ ఈ వ్యాఖ్యలు చేశారు. అప్పుడు వాజ్‌పేయ్... ఇప్పుడు మోదీ ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం నాగపూర్ పర్యటనకు వచ్చారు. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు కేశవ్ బలిరాం హెగ్డేవార్ జ్ఞాపకార్థం నిర్మించిన హెగ్డేవార్ స్మృతి మందిర్‌కు వెళ్లి ఆయన విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లి ఆ సంస్థ అధినేత మోహన్ భగవత్‌ను కలిసి కాసేపు ముచ్చటించారు. ఇలా ప్రధాని స్థాయిలో ఉన్న వారు ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం సందర్శించడం ఇది రెండోసారి. 2000 సంవత్సరంలో అప్పటి ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి కూడా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఇక్కడికి వచ్చారు. ఇప్పుడు మోదీ కూడా రావడాన్ని ఆయన రిటైర్మెంట్ ప్లాన్స్‌కు ముడిపెడుతూ సంజయ్ రౌత్ ఈ వ్యాఖ్యలు చేశారు. సంజయ్ రౌత్ చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రధాని మోదీతో పాటు బీజేపి అధినాయకత్వం ఎలా స్పందిస్తుందనేదే ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఆర్ఎస్ఎస్, బీజేపి స్నేహం ఆర్ఎస్ఎస్ బీజేపీకి అనుబంధ సంస్థగా పనిచేస్తోన్న సంగతి తెలిసిందే. బీజేపిలో పెద్ద పెద్ద నాయకులుగా ఎదిగిన వారిలో చాలామంది నాయకులు ఒకప్పుడు ఆర్ఎస్ఎస్‌లో చేరి అక్కడ అంచెలంచెలుగా ఎదిగిన వారే. ముఖ్యంగా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపి గెలుపులో ఆర్ఎస్ఎస్ పాత్ర ఎంతో కీలక పాత్ర పోషించిందని బీజేపి నాయకులే అంగీకరించారు. అంతేకాదు... బీజేపి నాయకత్వంపై ఆర్ఎస్ఎస్ ప్రభావం ఉంటుంది అనే విమర్శలు కూడా ఉన్నాయి. తాజాగా సంజయ్ రౌత్ వ్యాఖ్యలు కూడా అందులోంచి వచ్చినవే అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మోడీ తర్వాత ప్రధాని రేసులో యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్ ముందు వరుసలో ఉన్నట్లు కమలం పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ క్రమంలో ప్రధాని పదవి.. తన రాజకీయ భవిస్యత్?పై సీఎం యోగి ఆదిత్య నాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు పార్టీ హై కమాండ్ నుంచి అనుకూల సంకేతాలు ఉన్నాయా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. రాజకీయాలు నాకు పూర్తి కాల ఉద్యోగం కాదని.. నేను ఒక యోగినని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుతం నేను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిని. పార్టీ హైకమాండ్ నన్ను ఉత్తరప్రదేశ్ ప్రజల కోసం ఇక్కడ ఉంచింది. రాజకీయాలు నాకు పూర్తి ఉద్యోగం కాదు. ప్రస్తుతం నేను ఇక్కడ పనిచేస్తున్నా. దీనికి కూడా ఒక కాలపరిమితి ఉంటుంది. కానీ వాస్తవానికి నేను ఒక యోగిని" అని పేర్కొన్నారు. అలాగే బీజేపీ హై కమాండ్?తో తనకు విభేదాలు ఉన్నట్లు జరుగుతోన్న ప్రచారంపైన యోగి క్లారిటీ ఇచ్చారు. బీజేపీ పెద్దలతో తనకు ఎలాంటి విభేదాలు లేవని.. అదంతా ఫేక్ ప్రచారమని కొట్టిపారేశారు. పార్టీ అధిష్టానమే నాకు సీఎం పదవి ఇచ్చింది. అలాంటప్పుడు కేంద్ర నాయకులతో నాకు విభేదాలు ఉంటే నేను ఇక్కడ సీఎం పదవిలో ఎలా ఉంటానని ప్రశ్నించారు. ప్రధాని మోదీ పీఎం హోదాలో తొలిసారి 2025, మార్చి 30న మహారాష్ట్ర నాగ్?పూర్?లోని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు కేశవ్ బలిరామ్ హెడ్గేవార్‌కు ఆయన నివాళులర్పించారు. ఆర్ఎస్ఎస్ భారతదేశ సాంస్కృతిక, సైద్ధాంతిక వారసత్వాన్ని సూచించే మహా వృక్షమని అభివర్ణించారు. అలాగే.. నాగ్?పూర్?లో దివంగత ఖీూ చీఫ్ మాధవరావు సదాశివరావు గోల్వాల్కర్ అలియాస్ గురూజీ జ్ఞాపకార్థం స్థాపించిన మాధవ్ నేత్రాలయ ప్రీమియం సెంటర్?కు ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు.

## లోక్‌సభలో వక్ఫ్ బిల్లుపై వాడీవేడిగా చర్చ...

- మొదటి పేజీ తరువాయి

లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా రూలింగ్స్ తో చర్చ వాడీవేడిగా సాగుతోంది. చర్చ సందర్భంగా రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీకి చెందిన ఎన్.కె. ప్రేమచందన్ ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను లేవనెత్తుతూ, ఇక్కడ (లోక్ సభలో) ఒరిజినల్ బిల్లుపై చర్చించడం లేదని ఆక్షేపించారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీకి బిల్లులో కొత్త నిబంధనలను చేర్చే అధికారం ఉందా? అని ప్రశ్నించారు.రూల్ 81ని సస్పెండ్ చేయకపోతే లోక్‌సభకు కూడా కొత్త నిబంధనలను చేర్చే అధికారం లేదని ఆయన వాదించారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ సవరణలను సిఫార్సు చేయగలదు కానీ నేరుగా కొత్త నిబంధనలను చేర్చలేదని ప్రేమచందన్ స్పష్టం చేశారు.దీనికి సమాధానంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా జోక్యం చేసుకుంటూ, ప్రతిపక్షాల డిమాండ్ మేరకే బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపామని గుర్తు చేశారు. కమిటీ తన అభిప్రాయాలను తెలియజేసిందని, వాటిని క్యాబినెట్ సమీక్షించి ఆమోదించిందని చెప్పారు.ప్రతిప్‌క్షాల అభ్యర్థన మేరకు ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీకి అభిప్రాయాలు చెప్పే అధికారం లేకపోతే దాని ఉనికి అర్థరహితం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లో మాదిరిగా కమిటీలు రబ్బర్ స్టాంపులు కాదని, మార్పులను అంగీకరించకపోతే కమిటీకి అర్థం లేదని షా వ్యాఖ్యానించారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా వక్ఫ్ సవరణ బిల్లు 2025పై మా ట్లాడుతూ... ఎం.ఎన్. కౌల్ మరియు ఎస్.ఎల్. షక్ధర్ రచించిన 'పార్లమెంటు యొక్క ఆచరణ మరియు విధానం' అనే ప్రామాణిక గ్రంథాన్ని ఉటంకించారు. కమిటీకి విస్తృత అధికారాలు ఉంటా యని, అది బిల్లును సవరించడమే కాకుండా పునర్నిర్మించగలదని స్పష్టం చేశారు. కమిటీ బిల్లు యొక్క సారాంశం మారకుండా దాని శీర్షికను మార్చవచ్చు లేదా సంక్షిప్త పేరును కూడా ఇవ్వవచ్చు అని స్పీకర్ తెలిపారు. గతంలో ఇతర కమిటీలు కూడా ఇలాంటి సవరణలు చేశాయని ఆయన గుర్తు చేశారు.గత సంవ త్సరం పార్లమెంటులో ప్రతిపక్షాల ఆందోళనల మధ్య ప్రవేశపె ట్టిన ఈ బిల్లును పరిశీలన కోసం బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపారు. ఫిబ్రవరి 13న కమిటీ తన నివేదికను సమర్పించగా, ఫిబ్రవరి 19న క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అయితే, తమ ప్రతిపాదిత సవరణలను తిరస్కరించారని, తమ అసమ్మతి గళాలను నివేదిక నుండి తొలగించారని ప్రతిపక్ష ఎంపీలు ఆరోపించారు.నివేదికల ప్రకారం, కమిటీ ఎన్డీఏ ఎంపీలు ప్రతిపాదించిన 14 మార్పులను అంగీకరించింది, అయితే ప్రతిపక్ష సభ్యులు సూచించిన 44 సవరణలను తిరస్కరించింది. చట్టానికి పేరు మార్చడం, ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డుకు ముఖ్య కార్యనిర్వహణాధికారిగా నియమించడానికి అనుమతించడం, రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం ఇద్దరు ముస్లిమేతర సభ్యులను రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు నియమించే నిబంధన చేయడం, వివాదాస్పద ఆస్తి వక్ఫ్‌కు చెందినదా... లేదా ప్రభుత్వానికి చెందినదా అని నిర్ణయించే అధికారాన్ని జిల్లా కలెక్టర్‌కు ఇవ్వడం, "వక్ఫ్ బై యూజర్" అనే భావనను తొలగించడం, చట్టం ప్రారంభమైన ఆరు నెలల్లోపు ప్రతి వక్ఫ్ ఆస్తిని కేంద్ర డేటాబేస్‌లో నమోదు చేయడం, ట్రిబ్యునల్ నిర్ణయం అంతిమం అనే నిబంధనను తొలగించడం వంటి ముఖ్యమైన మార్పులు ఇందులో ఉన్నాయి.వక్ఫ్ నిర్వచనానికి నవీకరణలు చేయడం, నమోదు ప్రక్రియను క్రమబద్ధీకరించడం, వక్ఫ్ రికార్డుల నిర్వహణను మెరుగుపరచడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వంటివి కూడా సవరణ బిల్లులో ఉన్నాయి.

# మోడీజీ.. మిమ్మల్ని తెలంగాణ గల్లీలకు రప్పిస్తాం

- మొదటి పేజీ తరువాయి

ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని.. బీసీ బిల్లుకు అనుమతి ఇవ్వకపోతే ఢిల్లీ నుంచి మిమ్మల్ని తెలంగాణ గల్లీలకు రప్పిస్తాం అంటూ హెచ్చరించారు సీఎం రేవంత్ రెడ్డి.

ఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా.. తెలంగాణ సమాజం నుంచి.. బడుగు బలహీన వర్గాల నుంచి మీకు విజ్ఞప్తి చేస్తున్నాం.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం.. అసెంబ్లీలో తీర్మానం చేసి పంపించిన బిల్లుకు అనుమతి ఇవ్వండి లేదంటూ రాబోయే రోజుల్లో బీజేపీకి గడ్డుకాలమే అంటూ హెచ్చరించారు సీఎం రేవంత్ రెడ్డి.

42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటే మోదీకి ఏంటి సమస్య..?

తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటే మోదీకి ఏంటి సమస్య అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఢిల్లీలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీసీ పోరు గర్జన మహా ధర్నాలో పాల్గొన్న సీఎం.. ఈ సందర్భంగా కీలక వ్యాక్యలు చేశారు. రిజర్వేషన్లు గుజరాత్ లో అడగలేదని, ఢిల్లీలో కుర్చీ అడగలేని బలహీన వర్గాలకు రిజర్వేషన్లు అమలు చేయాలంటే ప్రధాని మోదీ ఎందుకు మద్దతు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లు ఇవ్వాల్సి వస్తుందనే జనగణన చేయటం లేదని ఆరోపించారు.

**ఈ సందర్భంగా సీఎం రేవంత్ కామెంట్స్:**

- ♦ భారత్ జోడో యాత్ర చేసి దేశ ప్రజల సమస్యలు రాహుల్ గాంధీ చూశారు
- ♦ తమ వాటా తేల్చాలని బహుజనులు ఆయనను అడిగారు
- ♦ అందుకే వాటా తేల్చేందుకు కులగణన చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది
- ♦ ఏ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఆ రాష్ట్రంలో కులగణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు
- ♦ దేశంలో అధికారంలోకి వచ్చి..జనగణనలో కులగణన చేసి దేశ వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తాం
- ♦ అందుకే నా మీద ఎంత ఒత్తిడి ఉన్నా కులగణన చేసి తీరాం
- ♦ బీసీలకు రిజర్వేషన్ లు ఇవ్వాలంటే మీ లెక్క ఎంతో తెలియదు అని కోర్టులు అన్నాయి
- ♦ అందుకే లెక్కలు తేల్చాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది.
- ♦ కులగణన చేసి, బీసీ బిల్లును ఫిబ్రవరి 4 తేదీన అసెంబ్లీ తీర్మానం చేశాం.
- ♦అందుకే సోషల్ జస్టిస్ డేగా ఫిబ్రవరి 4ను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం
- ♦ బీసీలది ధర్మమైన కోరిక.. దాన్ని పార్టీలు అమలు చేయాలి
- ♦ ఆనాడు మొరార్జీ దేశాయ్ మండల్ కమిషన్ ఏర్పాటు చేశారు
- ♦ఆ కమిషన్ 27 శాతం రిజర్వేషన్ ఇయ్యాలని సూచించింది
- ♦ వీపీ సింగ్ అమలు చేస్తామంటే వ్యతిరేకంగా జనతా పార్టీ కమండల్ ఉద్యమాన్ని తెచ్చి అడ్డుకునే ప్రయత్నం చేసింది
- ♦ఆ జనతా పార్టీ నుంచి వచ్చిన ప్రతినిధే ఈ ప్రధాని మోదీ
- ♦ బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాల్సి వస్తుందని, కులగణన చేయాల్సి వస్తుందని బీజేపీ ప్రభుత్వం 2021 జనాభా లెక్కలను చేయలేదు
- ♦ బీజేపీ కుట్ర చేసి జనగణన ను వాయిదా వేస్తోంది
- ♦ ఇది బహుజనుల సమస్య.. ఏకమై లెక్కలు తేల్చితేనే తప్ప ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లు పెరగవు
- ♦రాష్ట్ర ప్రభుత్వం లెక్కలు చేసి 56.3 శాతం బలహీన వర్గాల లెక్కలు తెలంగాణ ప్రభుత్వం తేల్చింది
- ♦దేశానికి దిక్సూచిగా మొదటిసారి 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుంది
- ♦ ప్రభుత్వ పరిపాలన, అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం
- ♦ రిజర్వేషన్ల అమలు కేంద్ర ప్రభుత్వ పరిధి.. అందుకే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాం
- ♦ అయిననూ పోయి రావలెను హస్తినకూ అని మహాభారత యుద్ధ సమయంలో పెద్దలు చెప్పారు
- ♦అందుకే అయిననూ హస్తినకు వచ్చితిమి..
- ♦బీసీ రిజర్వేషన్లకు అనుమతి ఇస్తే తెలంగాణలో 10 లక్షల మందితో సన్మానం చేస్తాం
- ♦ కానీ ఎందుకు బీసీ రిజర్వేషన్లకు ఆమోదం ఇవ్వడం లేదు
- ♦చట్టం, అధికారం ఉంది కదా అని మా మీద ఆదిపత్యం చలాయించాలని చూస్తే ఊరుకోం
- ♦ఢిల్లీలోనే ఎప్పుడూ ఉండరు.. మళ్లీ గల్లికి వస్తారు.. మాకు దొరుకుతారు.
- ♦ మా దగ్గర లెక్క తేలింది.. మాకు అనుమతి ఇవ్వండి మోదీ గారు అంటే.. ఆయన పట్టించుకోవడం లేదు

## 400 ఎకరాలను ధ్వంసం చేస్తుంటే హైడ్రా, రంగనాథ్ ఎక్కడ?

- మొదటి పేజీ తరువాయి

ఉన్నాయని, చెరువులను కాపాడతామని చెబుతున్న హైడ్రా ఎక్కడకు వెళ్లిందని ప్రశ్నించారు. కేసీఆర్ హరితహారం చేస్తే, రేవంత్ రెడ్డి హరిత సంహారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీరుతో ఆ ప్రాంగణంలోని జంతువులు చిత్రహింసలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు న్యాయం కోసం పోరాటం చేస్తున్నారని అన్నారు.

బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే అధికారులతో మాట్లాడి పోలీసులను అడ్డుకోవచ్చని స్పష్టం చేశారు. ఈ భూముల వ్యవహారంపై బీజేపీ, కాంగ్రెస్ కలిసి నాటకమాడుతున్నాయని ఆరోపించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు చిత్తశుద్ధి ఉంటే హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలోకి పోలీసులు రాకుండా అడ్డుకోవచ్చని వ్యాఖ్యానించారు. డ్రోన్ కెమెరాలతో జేసీబీ వీడియోలు తీసిన ఐదుగురు విద్యార్థులను అరెస్టు చేశారని ఆయన మండిపడ్డారు.బీజేపీ సహాయంతోనే రేవంత్ రెడ్డి 400 ఎకరాల భూమిని తీసుకున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ భూములపై రాష్ట్ర ప్రభుత్వానికి హక్కు ఉంటుందని, కానీ పార్కులను, అడవులను విక్రయిస్తామంటే ఎలా అని ప్రశ్నించారు. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీలోని భూమిని ఇవ్వవచ్చు అన్నారు. 400 ఎకరాల భూముల వ్యవహారంలో ప్రభుత్వ పెద్దల చీకటి కోణం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. గురువు చంద్రబాబు బాటలోనే శిష్యుడు రేవంత్ రెడ్డి నడుస్తున్నారని విమర్శించారు.

## కంచె గచ్చిబౌలి భూములపై నివేదికివ్వండి..

**హైదరాబాద్ పెన్ పవర్:**కంచె గచ్చిబౌలి భూముల వ్యవహారంపై కేంద్రం స్పందించింది. ఆ 400 ఎకరాలపై పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని ఈ మేరకు తెలంగాణ అటవీ శాఖకు లేఖ రాసింది కేంద్ర పర్యావరణ శాఖ. %ంజఖ%లో పర్యావరణానికి విఘాతం కలగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. అక్కడ చెట్లు, జంతుజాలానికి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్రానికి సూచించింది. నిజానిజాలపై విచారణ సాగించి పూర్తి నివేదికను అందించాలని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శిని కోరింది కేంద్ర అటవీ పర్యావరణ శాఖ.మరో వైపు కంచె గచ్చిబౌలి భూముల వివాదంపై తెలంగాణ హైకోర్టులో వాదనలు జరుగుతున్నాయి. పిటిషనర్ తరపున సీనియర్ కౌన్సిల్ రవి చంద్ వాదనలు వినిపిస్తున్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 54 ను రద్దు చేయ్యాలని కోరుతున్నారు. కంచె గచ్చిబౌలి భూములు ప్రభుత్వానివేనని ప్రభుత్వం తెలిపింది. సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన ఒక్క అంగుళం భూమి కూడా ప్రభుత్వం తీసుకోలేదని వెల్లడించింది. విద్యార్థులు రాజకీయ పార్టీల ట్రాప్ లో పడొద్దని సూచించింది.

## గచ్చిబౌలి భూముల్లో పనులు ఆపండి

**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్రంలో తీవ్ర వివాదస్పదంగా మారిన కంచె గచ్చిబౌలి భూముల వివాదంపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. (2025, ఏప్రిల్ 3) వరకు గచ్చిబౌలి భూముల్లో ప్రభుత్వం చేపట్టిన పనులను ఆపేయాలని ఆదేశించింది. అనంతరం ఈ పిటిషన్? తదుపరి విచారణను (ఏప్రిల్ 3) వాయిదా వేసింది. కాగా, కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాలకు సంబంధించి వివాదం నడుస్తోన్న విషయం తెలిసిందే. ఈ భూమి మాదే అని ప్రభుత్వం.. కాదు మాదే అని యూనివర్శిటీ విద్యార్థులు అంటున్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ఈ భూములను ప్రభుత్వం చదును చేయిస్తోంది. దీంతో వర్శిటీ విద్యార్థులు, ప్రతిపక్షాలు, విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాయి. ఈ క్రమంలో కంచె భూముల వివాదంపై వాటా ఫౌండేషన్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. గచ్చిబౌలి భూముల్లోని అటవీ సంపద ధ్వంసం కాకుండా చూసి.. పర్యావరణాన్ని కాపాడాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్?ను

బుధవారం (ఏప్రిల్ 2) విచారించిన హైకోర్టు.. ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. (ఏప్రిల్ 3) వరకు కంచె గచ్చిబౌలి భూముల్లో ఎలాంటి చెట్లు నరకడం కానీ, ఎలాంటి పనులు గానీ చేయొద్దంటూ ఆదేశించింది. అనంతరం ఈ పిటిషన్? తదుపరి విచారణను బుధవారానికి (ఏప్రిల్ 3) వాయిదా వేసింది. దీంతో కోర్టు నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది.

## ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పొడిగింపు

**హైదరాబాద్ పెన్ పవర్:**లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) రాయితీ గడువును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. ఈ రాయితీ గడువును ఈ నెలాఖరు వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఎల్ఆర్ఎస్ రుసుమును 25 శాతం రాయితీతో చెల్లించేందుకు మార్చి 31వ తేదీ వరకు మొదట గడువు ఇచ్చింది. తాజాగా ఈ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగించింది.

రాయితీపై ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించినప్పటికీ ఆశించిన స్థాయిలో రిజిస్ట్రేషన్లు జరగలేదు. ప్రజల నుంచి స్పందన ప్రభుత్వం అనుకున్నంతగా రాలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గడువును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.

## హెచ్‌సీయూలో తీవ్ర ఉద్రిక్తత.. పోలీసుల లాఠీఛార్జ్..!

- మొదటి పేజీ తరువాయి

బయటి వ్యక్తులను రానివ్వకుండా చేయడంతో పాటు విద్యార్థులను బయటకు పోనివ్వకుండా పోలీసులు అడ్డుకున్నారు.

దీంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా క్యాంపస్‌లో విద్యార్థులు, ప్రొఫెసర్లు నిరసనకు దిగారు. ఈ క్రమంలో పోలీసులు నిరసన తెలుపుతున్న ప్రొఫెసర్లు, విద్యార్థులపై లాఠీఛార్జ్ చేశారు. దాంతో పోలీసుల తీరుపై ప్రొఫెసర్లు, విద్యార్థులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదిస్తూ, పోలీస్ జులుం నశించాలని నినాదాలు చేశారు. దీంతో హెచ్‌సీయూ క్యాంపస్‌లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

### శ్రీవారిని దర్శించుకున్న ముఖేశ్

## అంబానీ తనయుడు ఆకాశ్

- మొదటి పేజీ తరువాయి

.ఉదయం ఆలయానికి చేరుకున్న ఆకాశ్‌కు అధికారులు స్వాగతం పలికారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆకాశ్ అంబానీ తిరుమలలోని ఎస్వీ గోశాలను సందర్శించారు. గోపూజ చేసి గోమాతకు దాణా అందించారు.

## లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లు...

- మొదటి పేజీ తరువాయి

మంత్రి రిజిజు మాట్లాడుతూ... మంత్రి మండలి ఆమోదం తర్వాతే బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టినట్టు తెలిపారు. బిల్లుపై విపక్షాలు అనవసరంగా వదంతులు ప్రచారం చేశాయని ఆరోపించారు. బిల్లులో లేని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టించాయని మంత్రి విమర్శించారు.

మైనారిటీల్లో అనవసర భయాలను సృష్టిస్తున్నారని, 1954లో మొదటిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. సవరణ బిల్లుతో ముస్లింలకు ఎలాంటి నష్టం ఉండబోదని కిరణ్ రిజిజు తెలిపారు. యూపీఏ అధికారంలో ఉంటే ఢిల్లీలోని కీలక స్థలాలు వక్ఫ్ సొంతం అయ్యేవని పేర్కొన్నారు. విలువైన భూములను కాంగ్రెస్ వక్ఫ్‌కు కట్టబెట్టిందని ఆరోపించారు. మసీదుల నిర్వహణపై ఈ చట్టం ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపబోదని స్పష్టం చేశారు. వక్ఫ్ చట్ట సవరణలపై ప్రజల అనుమానాలను నివృత్తి చేస్తామన్నారు.

## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబు...

**పెన్ పవర్ డెస్క్:**ఇటీవల ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. ఇవాళ నాగబాబు ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశారు. ఏపీ శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు... నాగబాబుతో ప్రమాణ స్వీకారం చేయించారు. మండలి చైర్మన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు, జనసేన నేతలు హాజరయ్యారు. శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని... భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడతానని... అంటూ నాగబాబు ప్రమాణం చేశారు. అనంతరం నాగబాబు సతీసమేతంగా ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. నాగబాబు, పద్మజ దంపతులు సీఎం కార్యాలయానికి వెళ్లి చంద్రబాబుకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా చంద్రబాబు... నాగబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. నాగబాబుకు శాలువా కప్పి, వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు.

## క్షీణించిన లాలూ ప్రసాద్ యాదవ్ ఆరోగ్యం

- మొదటి పేజీ తరువాయి

ఆయన కుమార్తె రోహిణి ఆచార్య కిడ్నీని దానం చేశారు. 2024 సెప్టెంబరులో ముంబైలో యాంజియోప్లాస్టీ చేయించుకున్నారు. 2014లో ముంబైలోని ఒక ఆసుపత్రిలో ఆయనకు ఓపెన్-హార్ట్ సర్జరీ జరిగింది.గత నెలలో లాలూ ప్రసాద్ యాదవ్ వక్ఫ్ సవరణ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. మార్చి 26న ఆయన గార్డెనిబాగ్ వద్ద బిల్లుకు వ్యతిరేకంగా జరిగిన నిరసనలో పాల్గొన్నారు. ఆ తరువాత ఆయన బహిరంగంగా కనిపించలేదు. ఇదిలా ఉండగా, ఆర్జేడీ కార్యకర్తలు, అభిమానులు ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు. 2025లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో లాలూ ప్రసాద్ యాదవ్ ఆరోగ్య పరిస్థితులు ఆర్జేడీ ఎన్నికల వ్యూహాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది.మాజీ రైల్వే మంత్రిగా, బీహార్ ముఖ్యమంత్రిగా పనిచేసిన లాలూ ప్రసాద్ యాదవ్ బీహార్‌లో పలు కులాలు, వర్గాలపై మంచి పట్టు ఉన్న రాజకీయ నేతలలో ఒకరు. ఆయన పార్టీకి మార్గనిర్దేశం చేస్తూ ఉంటారు. ఆయన అనుమతి లేకుండా పార్టీ నాయకులు ఎటువంటి నిర్ణయం తీసుకోరు. లాలూ ప్రసాద్ యాదవ్ ఇప్పటికే మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ పేరును ఎన్నికల ముందు పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించారు.

# విజయనగరంలో పట్టాలు తప్పిన నాగావళి ఎక్స్ప్రెస్

**విజయనగరం పెన్ పవర్:**
విజయనగరం రైల్వే స్టేషన్ సమీపం లోని వెంకటలక్ష్మి థియేటర్ జంక్షన్ వద్ద 'నాగావళి ఎక్స్ప్రెస్' పట్టాలు తప్పింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు రెండు బోగీలు తప్పిం చి మిగతా ట్రైన్ ను పంపించే ఏర్పాటు చేశారు. దీంతో ఘోర రైలు ప్రమాదం తప్పిందని అంతా ఊపిరిపీల్చుకున్నారు.

# పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం

**ఎమ్మెల్యే విజయరమణ రావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి ప్రతినిధి: పెన్ పవర్:** పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే చింత కుంట విజయరమణ రావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం పట్టణంలోని గ్యాస్ గోదాం వద్ద గల సుభాష్ నగర్ లో ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ రాష్ట్రంలోని రేషన్ షాపులలో తెల్ల కార్డు దారులకు ఇక నుంచి ప్రతి నెల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వానాకాలం వరి పంట కొనుగోలు సమయంలో రైతులకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లించి సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని కలెక్టర్ పేర్కొన్నారు. కొనుగోలు చేసిన సన్న రకం ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న 413 చౌక ధరల దుకాణాల ద్వారా ఇక నుంచి సన్న రకం బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుం దని, దీనికీ అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో 4 లక్షల క్వింటాళ్ల సన్న రకం బియ్యం రేషన్ షాప్ లో వద్ద అందుబాటులో ఉంచామని, పేదలకు అవసరమైన మేర బియ్యం అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో అధిక సంఖ్యలో సన్న రకం ధాన్యం పండటంతో మన జిల్లా అవసరాలు తీరడంతో పాటు ఆసిఫాబాద్ జిల్లాకు కూడా ఎగుమతి చేశామని కలెక్టర్ తెలిపారు. నాణ్యమైన బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఎక్కడ క్వాంటిటీ లో తేడా రాకుండా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులు, రేషన్ డీలర్లను ఆదేశించారు. ప్రజల కూడా ప్రభుత్వ అందిస్తున్న సందర్భంగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా మన ముఖ్య మంత్రి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకొని ఉగాది పండుగ నుంచి పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్నారని అన్నారు. పెద్దప ల్లి నియోజకవర్గంలో 55 రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం సరఫరా కార్యక్రమం జరుగు తుందని, అవసరమైన పరిస్థితులు ఉంటే అదనపు షాపులు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గతంలో ప్రజలకు రేషన్ ద్వారా దొడ్డు బియ్యం మాత్రమే సరఫరా చేశారని, దీని వల్ల చాలా వరకు రీసైక్లింగ్ జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే సంవత్సరానికి 2 వేల 700 కోట్లు భరిస్తూ పేదల కోసం సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతు లకు 2 లక్షల రుణ మాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. నియోజకవర్గంలో 59 కోట్ల 62 లక్షల రూపాయల ను రైతు ఖాతాలలో బోనస్ క్రింద జమ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య, జిల్లా పౌర సరఫరా ల అధికారి రాజేందర్, డి.యం. శ్రీకాంత్ , సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలపై సీఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి: పెన్ పవర్:**సచివాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష జరిపారు. రివ్యూకు న దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామ్ నారాయణ రెడ్డి, టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో జె.శ్యామలరావు, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి, చీఫ్ విజిలెన్స్ అధికారి, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, టీటీడీ అధికారులు హజరయ్యారు.

# దివాన్ చెరువు లో ఎద్దు వీరంగం

**రాజానగరం: పెన్ పవర్:**తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం దివాన్ చెరువులో ఎద్దు హల్ చల్ చేసింది. రోడ్లపై వెళుతున్న పలువురిని గాయపరిచింది. ఎద్దు మనుషులపై దాడి దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. ఘటనతో స్థానికులు భయాందోళనకు గురవతున్నారు. పురవీధుల్లో ఎద్దు రంకెలు వేస్తూ సంచరిస్తూ ఉండడంతో పరుగులు తీసారు. దివాన్ చెరువు పంచాయతీ అధికారులు, ఉన్నత అధికారులు స్పందించి వెంటనే ఎద్దును పట్టుకోవాలంటూ స్థానికులు డిమాండ్ చేసారు.

## హంద్రీనీవా జాప్యానికి జగనే కారణం

## మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ పెన్ పవర్:** విజయవాడ క్యాంపు కార్యాలయం లో హంద్రీనీవా ప్రాజెక్టు పనుల పురోగతిపై మంత్రి నిమ్మల రామానాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్, ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు, ప్రాజెక్ట్ సిఈలు, ఎస్ఈలు, ఈఈలు మరియు ఏజెన్సీల ప్రతినిధులు హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలకు జీవనాడి అయిన హంద్రీ నీవా ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ?ఏడాది బడ్జెట్లో అత్యధికంగా హంద్రీనీవాకు రూ. 3243 కోట్లు చంద్రబాబు కేటాయించారు. హంద్రీనీవా పాపానికి, జాప్యానికి రాయలసీమ బిడ్డననే చెప్పుకునే జగనే కారణం. 2014 -19 టీడీపీ పాలనలో హంద్రీనీవాకు 4000 కోట్లు ఖర్చు పెడితే వైసీపీ పాలనలో కేవలం రూ. 500 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. గత ప్రభుత్వం హంద్రీనీవ కరెంటు బిల్లులు కూడా చెల్లించకుండా బకాయిలు పెట్టిందని అన్నారు

# మునిసిపల్ కార్మికుల నిరసన

**విశాఖపట్నం: పెన్ పవర్:**మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ విశాఖ జీవిఎంసీ గాంధీ విగ్రహం వద్ద భారీ ధర్నాకు దిగారు. సిఐటియూ రాష్ట్రకమిటీ నిర్ణ యం మేరకు రోడెక్కిన కార్మికు లు ... తక్షణమే సమస్యలపై ప్రభు త్వం స్పందించాలని డిమాండ్ చేశారు. రైల్వే డిఆర్ఎం ఆఫ2స్ నుంచి గాంధీ విగ్రహం వరకు జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆద్వర్యంలో మున్సిపల్ కార్మికుల ర్యాలీ, మహాధర్నాకు దిగారు.ఈదర్నాకు ముఖ్య అతిథిగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు హాజరయారు.గత ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చెసి కార్మికులకు న్యాయం చెయాలని డిమాండ్ చేశారు...

# ఓటమి ఎరుగని ధీరుడు, హిందూ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్

**-నేడు ఆయన వర్ధంతి**

**( పెండ్యాల రామ్ కుమార్, మంథని )**



ఓటమి ఎరుగని ధీరుడు, హిందూ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్. క్రీ.శ. ఫిబ్రవరి 19, 1630వ సంవత్సరం వైశాఖమాసపు శుక్లపక్ష తదియనాడు పూణే జిల్లాలోని జున్నార్ పట్టణం దగ్గర గల శివనేరి కోటలో శహాజీ, జిజాబాయి పుణ్యదంపతులకు జన్మించాడు. వీరు మహారాష్ట్రలోని వ్యవసాయ కున్బీ కులానికి చెందినవారు. జిజాబాయికి శంభాజీ తర్వాత పుట్టిన కొడుకులు అందరూ మృతి చెందగా ఆమె పూజించే దేవత అయిన శివై (పార్వతి) పేరు శివాజీకు పెట్టింది. శివాజీ తండ్రి షాహాజీ నిజాంషాహీల ప్రతినిధిగా పనిచేస్తూ మొఘల్ రాజులకు వ్యతిరేకంగా అనేక యుద్ధాల్లో పాల్గొన్నాడు. షాజహాన్ దండయాత్ర చేసిన సమయంలో కీలకపాత్ర పోషించాడు. తన సహచరుడిని నిజాంషాహీ ప్రభువు హత్యచేయించడంతో తిరుగుబాటు బావుటాను ఎగురవేసి స్వతంత్ర మరాఠా సామ్రాజ్య స్థాపనకు నాంది పలికాడు. రాజ్య విస్తరణ కోసం చేసిన యుద్దాలలో పరాజయాన్ని చవిచూశాడు. తండ్రి వద్ద యుద్ధవిద్యలు, రాజనీతి మెలుకువలు నేర్చుకున్న శివాజీ తండ్రి పరాజయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అనేక నూతన యుద్ధతంత్రాలను రూపొందించాడు.

సకలవిద్యలను అవపోసన పట్టిన ఆయన మరాఠాసామ్రాజ్య స్థాపనే లక్ష్యంగా తన వ్యూహాలను రచించాడు. 17 సంవత్సరాల వయస్సులోనే సూల్తానులలో యుద్ధాలకు తలపడిన శివాజీ బిజాపూర్ సామ్రాజ్యానికి చెందిన తోర్నా కోటను సొంతం చేసుకున్నాడు. యుద్ధ భయంకరుడుగా పేరుపొందిన అఫ్జల్ఖాన్ శివాజీ మెరుపు దాడులు, గెరిల్లా యుద్ధ పద్దతులు తెలుసుకుని ఆయనను రెచ్చకొట్టేలా శివాజీకి ఇష్టదైవమైన భావానీదేవి ఆలయాన్ని కూల్చివేశాడు. అఫ్జల్ కుట్రలు తెలుసుకున్న శివాజీ ప్రతాప్ఘడ్ కోట లోసమావేశానికి అంగీకరిస్తాడు, ముందు జాగ్రత్తగా ఉక్కుకవచాన్ని ధరించి పిడిబాకును దాచుకుని చర్చలకు సిద్ధమవుతాడు.

శివాజీ ని అంతమొందించడమే లక్ష్యంగా పెట్టుకున్న అఫ్జల్ కత్తితో శివాజీపై దాడి చేస్తాడు, ఉక్కుకవచం కారణంగా రక్షించబడిన శివాజీ వెంటనే పిడిబాకులో దాడిచేస్తాడు, సైనికాధికారి చేతిలో అఫ్జల్ ఖాన్ మరణించగా మెరుపుదాడుల్లో సైనాన్ని మట్టికరిపిస్తాడు. ప్రతాప్ ఘడ్ యుద్ధంతో శివాజీ కీర్తిప్రతిష్టలు భారతదేశమంతటా వ్యాపిస్తాయి. ఎందరో హిందూ రాజులు ఆయన కు సంఘీభావం తెలియజేస్తారు. అఫ్జల్ఖాన్ మరణాన్ని సహించలేని బిజాపూర్ సుల్తాన్ పదివేలమంది అతిబలవంతులైన సైనికులను శివాజీని అంతమొందించడానికి పంపిస్తాడు. ఐదు వేలమంది మరాఠాయోధులతో హరహరమహా దేవ అంటూ విజృంభించిన శివాజీ వారిని ఊచకోతకోశాడు.

శివాజీ పరాక్రమాలను తెలుసు కున్న మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ముందుజాగ్రత్తగా అపారమైన సైనికశక్తిని, సిద్ది జోహార్ అనే సైనికాధ్యక్షుడిని కొల్హాపూర్లో మోహ రిస్తాడు. సమీపంలోని పన్హాలా కోటలో వందలమంది అనుచరులతో ఉన్న శివాజీ విషయం తెలుసుకుని కోటనుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తాడు. ఈ యుద్ధంలో అతిఎక్కువమంది సైనికులను కోల్పోయిన శివాజీ సంధికి అంగీకరిస్తాడు. ఈ సంధిలో భాగంగా శివాజీ సామ్రాజ్యం స్వతంత్ర్య రాజ్యంగా గుర్తింపు, సిద్ది జోహార్ విజయానికి బహుమతిగా పన్హాలా కోట దక్కింది. సుల్తానులతో శివాజీ చేసిన ఆఖరు పోరు పవన్ ఖండ్ యుద్ధం.

శివాజీతో యుద్ధంలో ఎలాగైనా విజయం సాధించాలన్న లక్ష్యంతో ఔరంగజేబు తన మేనమామ షాయిస్తాఖాన్ వెంట లక్షకు పైగా సైన్యాన్ని, ఆయుధాలను ఇచ్చి దక్కన్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవాలని ఆదేశిస్తాడు. అయితే మొగల్సేనల ముందు మరాఠి సేనలు నిలువలేక పోతారు. ఓటమిని అంగీకరించిన శివాజీ పూణే వదిలి వెళ్లిపోతాడు. శివాజీ నిర్మించిన లాలామహల్ లో షాయిస్తాఖాన్ నివాసం ఏర్పాటుచేసుకుని, శివాజీ దాడి నుంచి ముందస్తుజాగ్రత్తగా పూణే నగరమంతా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాట్లు చేసుకుంటాడు. మారువేషంలో వచ్చిన శివాజీ షాయిస్తాఖాన్ గదిలోకి చేరి కత్తితో దాడి చేస్తాడు. గాయపడిన ఖాన్ సైనికుల సహాయంలో ప్రాణాలు దక్కించుని ఔరంగజేబు వద్దకు చేరుతాడు. తిరిగి తన కోటను స్వాధీనం చేసుకున్న శివాజీ సూరత్ నగరం పై దాడి చేసి అపారమైన ధనాన్ని, ఆయుధాలను దోచుకుని తన సైన్యాన్ని బలోపేతం చేసుకుని క్రమంగా మొఘలుల, బీజాపూర్ సుల్తానుల కోటలను ఒక్కొక్కటిగా స్వాధీనం చేసుకుంటాడు.

మొఘల్ సర్దార్గా ఉండడానికి అంగీకరించి 23కోటలను, నాలుగు లక్షల రూపాయలను చెల్లిస్తాడు. ఔరంగజేబు తన పుట్టినరోజు సందర్భంగా శివాజీని , అతని ఆరేళ్ల కొడుకు శంభాజీని ఆహ్వానించి నిండుసభలో అవమానపరుస్తాడు. మరాఠీల తిరుగుబాటుకు బయపడి శివాజీని హతమర్చకుండా అతిథిగృహంలోనే బందీచేస్తాడు. చాకచాక్యంతో అక్కడినుంచి తప్పించున్న శివాజీ రహస్యంగా తన కార్యకలాపాలు నిర్వహిస్తూ 1674 నాటికీ లక్షమంది సుశిక్షితులైన సైన్యాన్ని, ఆయుధాలను, అశ్వాలను, గుఢాచారి వ్యవస్థను, నౌకావ్యవస్థను ఏర్పాటుచేసుకుంటాడు. శ్రీశైలం వచ్చి అక్కడ భవానీదేవిని ధ్యానిస్తాడు. ఆయన భక్తికి మెచ్చిన దేవి ప్రత్యేక్షమై ఖడ్గాన్ని ప్రసాదిస్తుంది.(ఇప్పటికీ ఆ ఖడ్గం మ్యూజియంలో ఉంది.) మరాఠ సామ్రాజ్యాన్ని విస్తరించాలన్న ఆకాంక్ష, దేవి ఆశీస్సులు ఉన్న ఖడ్గంతో శివాజీ ఎన్నో కోటలను సులువుగా స్వాధీనం చేసుకున్నాడు. కొండ కోట ను స్వాధీనం చేసుకోవడానికి అత్యంత గొప్ప సైనికాధికారిగా పేరు తెచ్చుకున్న తానాజీని పురమాయిస్తాడు శివాజీ. కోట నిర్మాణాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తానాజీ యశ్వంతి అనే ఉడుముకు తాడు కట్టి కొండపైకి విసిరి, ఆ తాడు హాయంతో కోట లోకి ప్రవేశించి కోటను స్వాధీనం చేసుకుంటాడు. అయితే ఈ పోరులో తానాజీ మరణిస్తాడు. కోటను గెలిచాం కాని సింహాన్ని కోల్పోయామని ఆవేదన చెందిన శివాజీ ఆ కోటను సింహఘడ్ గా మార్చాడు.

మరాఠాసామ్రాజ్యాన్ని వ్యాపించచేసిన శివాజీకి రాయఘడ్ కోటలో వేదపఠనాల మధ్య క్షత్రియరాజులందరికీ అధిపతిగా కీర్తిస్తూ ఛత్రపతి బిరుదును ప్రదానం చేస్తారు. ఎన్నో కోటలపై దండయాత్రలు చేసిన శివాజీ ఏ మతానికి చెందిన పవిత్రస్థలాలను ధ్వంసం చేయలేదు. మొగలులకు, సుల్తాన్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఆయన కొలువులో అనేకమంది ముస్లీంలు ఉండేవారు. సైన్యంలో మూడొంతులు ముస్లింలే. శివాజీకి సర్వసైన్యాధ్యక్షులుగా దౌలత్ఖాన్, సిద్ధిక, నావికాదళానికి ఇబ్రహీం ఖాన్, మందుగుండు విభాగానికి అధ్యక్షుడుగా సిద్ది ఇబ్రహీం బాధ్యతలు నిర్వహించేవారు. పరస్త్రీలను మాతృ సమానురాలుగా చూసిన గొప్ప వ్యక్తి శివాజీ. గెరిల్లా విధానంలో పోరాటం, కొత్త ఆయుధాలను కనుగొవడం శివాజీ అవలంభించిన యుద్ధవై?పుణఅయాలే. 27 సంవత్సరాల పాటు సుదీర్ఘకాలం అనేక యుద్ధాలు చేస్తూ మూడువందల కోటలను తన ఆధీనంలో ఉంచుకుని, లక్షమంది సైన్యాన్ని తయారు చేసిన శివాజీ కొండలపై సాంకేతిక విలువలతో శత్రుదుర్భేధ్యమైన కోటలను నిర్మించడంలో ప్రపంచఖ్యాతిని సొంతం చేసుకున్నాడు. నాసిక నుంచి మద్రాసు వరకు 1200 కిలోమీటర్ల మధ్య 300 కోటలు నిర్మించాడు.

# విప్లవ వీరుడా... అందుకో నివాళి

**తరతరాలకు తరగని స్ఫూర్తి ప్రదాత**

**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్**

**యువజన సంఘనీ అధ్యక్షులు ఎడ్ల శ్రీకాంత్ గౌడ్**

**షాద్ నగర్ లో ఘనంగా**
**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ ఆత్మ బలిదాన్ దివస్ (వర్ధంతి) వేడుకలు**

ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించిన తొలి తెలుగు తేజం. గోల్కొండ కోటపై మొగలాయిల పెత్తనాన్ని ధిక్కరించిన ధీశాలి. ఔరంగజేబుకే ముచ్చమటలు పట్టించిన పోరాట యోధుడు. పేదల పాలిట ఆపద్బాంధవుడు... సమసమాజ స్థాపన సాధనకు ప్రాణాలను పణంగా పెట్టిన వీరుడు. రాజరికంలో వికసించిన సామ్యవాద గొంతుక సర్దార్ సర్వాయి పాపన్న. నేడు ఆయన 315వ . ఆత్మ బలిదాన్ దివస్ (వర్ధంతి) ఈ సందర్భంగా ఆ మహావీరుడి యాదిలో..! గోల్కొండ ఖిల్లాపై విజయ పతాకాన్ని ఎగురేయడమే లక్ష్యంగా తుదివరకు పోరాడిన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్. జన హృదయంలో అతనొక సర్దార్. చాకలి సర్వన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాళ్లు, దూదేకుల పీరు, కొత్వాల్ మీరు సాహెబ్...వీరంతా ఆయన ప్రధాన అనుచరులు. పన్నెండు మందితో మొదలైన ఆ పోరాటం, పన్నెండు వేల మంది సైన్యంగా అవతరించింది. అదంతా పాపన్న నాయకత్వంలో రూపొందిన సైన్యమే. “అమ్మా! తాటిచెట్టు ఎక్కను. లొట్టి పట్టను. గోల్కొండ పాలనా పగ్గాలు పట్టడమే నా జీవిత ఆశయం” అని తన తల్లి సర్వమ్మకు పాపన్న మాటిచ్చినట్లు చారిత్రక అధ్యయనకారుల రచనల ద్వారా వెల్లడవుతుంది. “గోల్కొండ కోటను ఏడు గడియలు పాలించాడు.

కుతుబ్షాహీ రాజ్యాన్ని ఓడించిన ఔరంగజేబు 1687లో గోల్కొండ రాజ్యాన్ని హస్తగతం చేసుకున్నాడు. అదే సమయంలో ప్రాంతాల వారీగా జాగిర్దారు, సుబేదారుల పదవుల్లో తన మనుషులను నియమించి, వాళ్లకు పరిపాలనా బాధ్యతలు అప్పగించాడు మొగల్ చక్రవర్తి. జాగిర్దార్లు, పాలనాధికారుల దౌర్జన్యాలకు అడ్డూ అదుపూ లేకుండా సాగాయి. పేద, సామాన్య ప్రజల నుంచి విపరీతంగా పన్ను వసూలు చేయడం పెచ్చుమీరింది. అధికారంలో ఉన్నవాళ్ల ఆగడాలు పెరిగాయి. పేదల కష్టాలు, కడగండ్లను చూసి చలించిన సర్వాయి పాపన్న పెత్తందారీలపై ధిక్కార బావుటా ఎగురవేశాడు. సైన్యాన్ని కూడగట్టి గెరిల్లా పోరాటం ద్వారా తన స్వస్థలం ఖిలాషాపూర్ రాజధానిగా పాలన సాగించాడు. భువనగిరి కోటను వశం చేసుకొని సుమారు రెండు దశాబ్దాల పాటు ఏలాడు. లొట్టిపట్టే చేతితో ఆయుధం ధరించి రాచరికంలో సామ్యవాద సమాజాన్ని నెలకొల్పేందుకు ప్రయత్నించాడు. పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలీకుడు కూడా.

రాజవంశీకులే రాజ్యాధికారం చేపడతారనే నానుడిని చెరిపేసి, చరిత్రలో మహావీరుడిగా చిరస్మరణీయుడిగా మిగిలాడు. మొగలాయిలకు వ్యతిరేకంగా పోరాడిన పాపన్న 1709లో కన్నుమూశారు. ఆయన మరణంపై పలు కథనాలు ప్రచారంలో ఉన్నాయి. శత్రువుల చేతిలో కన్నుమూయడాన్ని అవమానంగా భావించిన పాపన్న తన బాకుతో తానే శిరచ్ఛేదనం చేసుకున్నాడని ప్రచారంలో ఉంది. దక్కన్ రాజ్యంపై ఢిల్లీ పెత్తనాన్ని ధిక్కరించి గోల్కొండ ఖిల్లాపై స్వతంత్ర్య బావుటా ఎగరేసిన సర్దార్ సర్వాయి పాపన్న పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకం. సమకాలీన రాజకీయాలకూ ఆయన ధిక్కార బాట ఆదర్శనీయం. ఈ కార్యక్రమం లో ఎడ్ల శ్రీకాంత్ గౌడ్, కనం ప్రేమ్ కుమార్ గౌడ్, పీర్లగూడెం అభిలాష్ గౌడ్, బంటారం మహేష్ గౌడ్, కంది రఘు గౌడ్, పోలేపల్లి సందీప్ గౌడ్,మొగిలిగిద్ద కార్తీక్ గౌడ్,పోలేపల్లి ప్రవీణ్ గౌడ్, అనిమి రఘు గౌడ్,పెండ్లి మడుగు వంశీ గౌడ్, గౌతపురం శ్రీకాంత్ గౌడ్, పెంటమిది శివశంకర్ గౌడ్,బాదేపల్లి గోపాల్ గౌడ్, ఎదిరే ఉదయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండలో రేషన్ రాజకీయం!

**కోమటిరెడ్డి వర్సెస్ జానా రెడ్డి వర్గం**

**ఎంపీ రఘువీర్ ను అవమానించారని ప్రోటోకాల్ రగడ**

**జానారెడ్డి ఎంట్రీతో రసవత్తర పోరు**

**జిల్లా రాజకీయాల్లో కొత్త సమీకరణాలు**



**నల్గొండ పెన్ పవర్:** నల్గొండ జిల్లాలో ప్రారంభమైన రేషన్ పంపిణీ కార్యక్రమం రాజకీయ రగడకు దారితీసింది.తాజాగా నల్గొండ జిల్లా కనగల్ మండలం,జి యడవెల్లి గ్రామం లో సన్న బియ్యం పంపిణీ ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు.అయితే ఈ కార్యక్రమంలో ఎంపి కుందూరు రఘువీర్ రెడ్డిని అవమానించారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.స్టేజి పై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లో అయన ఫోటో ప్రచురితం చేయకుండా అవమానాపరిచారని, ప్రోటోకాల్ పాటించకుండా అధికారులు వ్యవహరించారని ఎంపి అనుచరులు మండిపడుతున్నారు.ఈ వ్యవహారం నల్గొండ జిల్లా రాజకీయాల్లో కొత్త చిచ్చు రేపింది. ప్రస్తుతం ఈ వ్యవహారం నల్గొండ జిల్లా రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జానారెడ్డి వర్సెస్ కోమటిరెడ్డి రాజకీయ సమీకరణాలు ఈ వివాదానికి ఆజ్యం పోస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారానికి దారితీశాయి. మంత్రి మాట్లాడుతు గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని రేషన్ కార్డులలో పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నామని చెప్పారు. ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, ఎల్పిజి కనెక్షన్ లను తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు.అయితే, ఈ వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు తీవ్రంగా విబేదిస్తున్నాయి..గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను మంత్రి తక్కువ చేసి మాట్లాడుతున్నారని, ఇది సరికాదని వారు ఆరోపిస్తున్నారు. అంతేకాక, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డిని అవమానించడం కూడా రాజకీయంగా బిఆరెస్ నేతలు ఉపయోగించుకుంటున్నారు.ఈ వ్యవహారం జిల్లా రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

నల్గొండ జిల్లాలో జానారెడ్డి వర్సెస్ కోమటిరెడ్డి రాజకీయ సమీకరణాలు ఈ వివాదానికి మరింత ఆజ్యం పోస్తున్నాయట. ఇద్దరు సీనియర్ నేతల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుండటంతో, ఈ వివాదం మరింత ముదిరే అవకాశం ఉంది.రానున్న రోజుల్లో నల్గొండ జిల్లా రాజకీయాల్లో మరిన్ని కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉంది

# జగన్ చేసిన తప్పే రేవంత్ చేస్తున్నారా...





**హైదరాబాద్, ఏప్రిల్ 2, పెన్ పవర్:** వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఎనుముల రేవంత్ రెడ్డి.. ఇద్దరూ రెడ్డి సామాజికవర్గానికి చెందిన నేతలే. ఒకరు ఆంధ్రప్రదేశ్ సీఎంగా పని చేయగా.. మరొకరు ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి. ఇద్దరూ తమ ఇమేజ్‌తో తమ తమ పార్టీలను అధికారంలోకి తెచ్చినవారే. అయితే ఇద్దరూ భిన్న ధ్రువాల్లాంటి వారు. తాను సీఎం అయ్యాక జగన్ కనీసం ఫోన్ చేసి విష్ చేయలేదని ఆ మధ్య రేవంత్ స్వయంగా చెప్పారు. రేవంత్ గతంలో టీడీపీలో పని చేయడం.. చంద్రబాబు శిష్యుడనే ముద్ర.. తెలుగుదేశం అనుకూల మీడియా సపోర్ట్ ఉండటంతోపాటు.. జగన్, కేసీఆర్ మధ్య మంచి సంబంధాలు ఉండటమే దీనికి కారణం కావచ్చు.ఇక ఇద్దరి మధ్య సారూప్యతల విషయానికి వస్తే.. ఇద్దరూ జగమొండిగా పేరు తెచ్చుకున్నవాళ్లే. ఎన్ని ఆటంకాలు వచ్చిన తమకు నచ్చిన పని చేసుకుంటూ ముందుకెళ్లే స్వభావం ఉన్న నేతలే వీరిద్దరూ. అదే వీరి బలం, అదే వీరి బలహీనత కూడా.తాజాగా కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం తెలంగాణ వ్యాప్తంగా దుమారం రేపుతున్న వేళ.. రేవంత్ రెడ్డి చేస్తున్న పని జగన్‌ను గుర్తుకు తెచ్చింది. జగన్ అధికారంలో ఉన్నప్పుడు.. మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకొచ్చి.. విశాఖపట్నాన్ని ఎగ్జిక్యూటివ్ కేపిటల్‌గా ప్రకటించిన సంగతి తెలిసిందే కదా. మరోసారి అధికారంలోకి వస్తే విశాఖ నుంచే పాలన వ్యవహారాలు చక్కబెట్టాలని జగన్ భావించారని.. అందుకే రుషికొండపై ప్యాలెసులు నిర్మించారని చెబుతుంటారు.ఈ ప్యాలెస్‌ల నిర్మాణం కోసం సముద్రపు ఒడ్డున పచ్చల హారంలా ఉండే రుషికొండకు గుండుకొట్టినట్టుగా చేశారంటూ గతంలో ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టాయి. రుషికొండ ప్యాలెస్ వ్యవహారం ఎన్నికల ప్రచారంలో టీడీపీకి, కూటమికి ఓ అస్త్రంలా పనికొచ్చింది. ఈ వ్యవహారం వైసీపీని ఇరుకునపెట్టింది. విశాఖపట్నంతోపాటు ఉత్తరాంధ్రలో వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది.ఇప్పుడు కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలోనూ రేవంత్ రెడ్డి సర్కారు పట్ల జనంలో వ్యతిరేకత కనిపిస్తోంది. న్యూట్రల్‌గా ఉండేవారు సైతం సోషల్ మీడియాలో ఈ విషయమై గళం విప్పుతున్నారు. ఇక బీఆర్ఎస్, బీజేపీ సంగతి చెప్పక్కర్లేదు. కంచ గచ్చిబౌలి ప్రభుత్వ భూమే కావచ్చు.. దానికి హెచ్‌సీయూకి సంబంధం లేని మాట నిజమే కావచ్చు. కానీ ఆ 400 ఎకరాల భూమి కాలక్రమంలో ఓ చిట్టడివిలా మారింది. ఈ చిట్టడివిలో రకరకాల చెట్లు, పక్షులు, వన్యప్రాణులు ఉన్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అక్కడ నీటి వనరులు కూడా ఉన్నట్లు వీడియోలను బట్టి తెలుస్తోంది. జేసీబీలు చదును చేస్తున్నప్పుడు నెమళ్లు రోదిస్తున్న వీడియోలు వైరల్ అవుతున్నాయి.

# నీటి కొరత షురూ...



**హైదరాబాద్, ఏప్రిల్ 2, పెన్ పవర్:**
హైదరాబాద్ నగరంలో భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. నగర అభివృద్ధి వేగంగా జరుగుతున్నప్పటికీ.. దీని ప్రభావం భూగర్భ జలాలపై తీవ్రంగా పడింది. ఇటీవల జలమండలి జరిపిన ఒక సర్వేలో హైదరాబాద్ పరిధిలోని చాలా ప్రాంతాల్లో భూగర్భ జలాలు తీవ్రమైన స్థాయిలో పడిపోవడం గుర్తించబడింది. ఔటర్ రింగ్ రోడ్డు వరకూ 948 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్వహించిన సర్వేలో.. కేవలం 27 చదరపు కిలోమీటర్లలోనే జలమండలి సూచించిన స్థాయిలో జలాలు ఉన్నాయని.. మిగతా 921 చదరపు కిలోమీటర్లలో ఈ జలాలు ప్రమాదకర స్థాయికి చేరుకున్నట్లు నిర్ధారించారుపరిణామం.. నగరంలోని అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతాలైన హైటెక్ సిటీ, మాదాపూర్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి తదితర ప్రాంతాల్లో కూడా తీవ్ర ప్రభావాన్ని చూపింది. జలమండలి చేసిన సర్వేలు ఈ ప్రాంతాల్లో భూగర్భ జలాలు దాదాపు లేనట్టుగా సూచిస్తున్నాయి. ప్రత్యేకంగా.. ఎఐఇం చుట్టూ దాదాపు 5 కిలోమీటర్ల పరిధిలోని ప్రాంతాలలో వర్షపు నీరు ఎక్కడా భూమిలోకి రాకుండా సిమెంట్ పల్లాలు, ఇతర నిర్మాణాలు అడ్డుకుపోతున్నాయని గుర్తించారు.గత ఏడాది కంటే వర్షపాతం ఎక్కువ అయినప్పటికీ.. అందులోని నీరు ఎక్కువగా గ్రౌండ్‌వాటర్‌కు చేరకుండానే.. మూసీ నదిలోకి లేదా డ్రైనేజీ ద్వారా వెళ్లిపోతున్నట్లు కనిపిస్తోంది. ఈ పరిస్థితుల వల్ల.. నగరంలోని ప్రజలు 11,000 ట్యాంకర్లను ప్రతిరోజూ తమ అవసరాల కొరకు బుక్ చేస్తున్నారు. 2024లో.. నగరంలో 586 వాటర్ ట్యాంకర్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. కానీ ఇప్పుడు 678 వాటర్ ట్యాంకర్లు వినియోగంలో ఉన్నాయి.ఈ పరిస్థితికి పరిష్కారం చూపడానికి జలమండలి 81 వాటర్ ఫిల్లింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసింది. కానీ ఈ డిమాండ్ పెరిగిపోవడంతో.. జలమండలి మరో 17 కొత్త స్టేషన్లను ప్రారంభించడానికి సిద్ధమైంది. హైదరాబాద్‌లోని అగ్రనగరాలు.. హైటెక్ సిటీ, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, నిజాంపేట్, మాదాపూర్, ప్రగతి నగర్, మణికొండ, ఎస్సార్ నగర్ ప్రాంతాలు ఇప్పటికే అత్యధికంగా వాటర్ ట్యాంకర్ల డిమాండ్‌ను ఎదుర్కొంటున్నాయి. పలు అపార్ట్మెంట్లలో బోర్లు పని చేయక.. వాటర్ ట్యాంకర్లపై ఆధారపడే పరిస్థితి ఏర్పడింది.ఈ పరిస్థితి.. పర్యావరణ రక్షణకు సంబంధించిన ప్రాముఖ్యతను మరింత పెంచుతుంది. జల వనరులను సురక్షితంగా కాపాడుకోవడం.. వాటి వినియోగాన్ని సక్రమంగా నిర్వహించడం.. తద్వారా భవిష్యత్తులో నీటి సమస్యలను నివారించడానికి ప్రజలు , అధికారులు కలిసి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు భాసిన తొలి అమరుడు మన దొడ్డి కొమురయ్య

**-నేడు ఆయన జయంతి**

**( పెండ్యాల రామ్ కుమార్, మంథని )**




నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమి కొసం భూక్తి కొసం వెట్టిచాకిరి విముక్తి కొసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు భాసిన తొలి అమరుడు మన దొడ్డి కొమురయ్య. హైదరాబాద్ సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు ఉస్మాన్ ఆలీ ఖాన్ నుంచి విముక్తి కోసం సంస్థాన ప్రజలు 1946 నుంచి 1948 మధ్య వీరోచిత పోరాటం చేశారు. దీన్నే తెలంగాణ విమోచనోద్యమంగా పిలుస్తారు. తెలంగాణ సాయుధ పోరాటం చరిత్ర వినగానే మొదటగా గుర్తొచ్చేది తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు తొలి అమరుడు దొడ్డి కొమరయ్య. 03 ఏప్రిల్ 1927లో వరంగల్లు జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో సాధారణ గొర్రెల పెంపకందార్ల కుటుంబములో జన్మించాడు. ఇతని అన్న దొడ్డి మల్లయ్య కమ్యూనిస్టు పార్టీ గ్రామ నాయకుడు. విసునూర్ దేశ్‌ముఖ్ రామచంద్రా రెడ్డి తల్లి జానకమ్మా దొరసాని. ఆమె కడికవెండిలో వుండేది. ఈమె ప్రజల పట్ల అతి క్రూరంగా వ్యవహరించేది. మనషులను వెట్టిచాకిరి చేయించడంలో వడ్డీలు వసూలు చేయడంలో రకరకాల శిక్షలు, జరిమానాలు విధించడంలో పేరుగాంచింది. వెట్టి చాకిరికి దొపిడికి వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాట సేనాని ఆరుట్ల రాంచంద్రారెడ్డి, కడివెండి వెళ్లి ఆంధ్ర మహా సభ సందేశాన్ని ప్రజలకు వినిపించాడు. దీంతో గ్రామంలో సంఘమేర్పడింది. ఉత్సాహంగా యువతీ యువకులు ముందుకొచ్చారు. దిన దినంగా కడివెండిలో సంఘం బలంగా అయింది. వెట్టచాకిరిని నిర్మూలించారు. దొరలు, విసునూర్ ల ఆటలను అరికట్టించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిననూ నిజాం సంస్థానంలోని ప్రజలకు మాత్రం స్వాతంత్ర్యం లేకపోవడాన్ని ఇక్కడి ప్రజలు జీర్ణించుకోలేక పోయారు. దేశమంతటా స్వాతంత్ర్యోత్సవాలతో ప్రజలు ఆనందంతో గడుపుచుండగా నిజాం సంస్థాన ప్రజలు మాత్రం నిరంకుశ బానిసత్వంలో కూరుకుపోయారు. 1946 జులై 2 న విసునూర్ నైజాం అల్లరి మూకలు రౌడీలతో 40 మంది వచ్చారు. ప్రజలంతా ఏకమై కర్రలు, బడిశెలు, గునపాలు అందుకుని విసునూర్, నిజాం, రజాకర్లను తరిమికొట్టారు.కడివెండి గ్రామంలో 1946 జులై 4న దేశ్‌ముఖ్ తొత్తులకు, రజాకార్లకు వ్యతిరేకంగా గుత్పల సంఘం తిరుగుబాటు లేవదీసింది. మల్లయ్య, కొమురయ్య నాయకత్వంలో ఆ తిరుగుబాటు ముందుకు సాగింది. మల్లయ్య, కొమురయ్యలను మట్టుబెడితే ఉద్యమం ఆపేయవచ్చునని జానకమ్మ దొరసాని ఆలోచించింది. దొరలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఊరేగింపుగా గడీ దగ్గరకు ర్యాలీ రాగానే రజాకార్లు, దొర బంట్లు గడీ లోపలి నుంచి జనంపైకి కాల్పులు జరిపారు. తొలుత దొడ్డి మల్లయ్య మోకాళ్లలో, మంగలి కొండయ్య నుదుట, దొడ్డి నర్సయ్య మోచేతి గుండా తూటాలు వెళ్లాయి. దొడ్డి కొమురయ్య పొట్టను చీల్చుకుంటూ తూటాలు పోవడంతో రక్తపు మడుగులో అతను నేలకొరిగాడు. కొమురయ్య రక్తంతో అక్కడి నేలంతా తడిచింది. నైజాం అల్లరి మూకలు, విసునూర్ తుపాకి తూటాలకు నేలరాలిన అరుణతారగా తెలంగాణ విప్లవంలో చెరగని ముద్రవేసుకున్నాడు దొడ్డి కొమురయ్య. మరణ వార్త జనగాం ప్రాంత ఆంధ్రమహాసభ కార్యకర్తలందరకీ విషాదకరమైన వార్తయింది. దేశ్‌ముఖ్, విసు నూర్ ఆగడాలన ఎదుర్కోవడానికి పాలకుర్తి ప్రాంతం నుంచి యాదగిరిరావు, నిర్మల్ కృష్ణమూర్తి, నాయకత్వంలో ఆరు వేల మంది ప్రజాసైన్యం బయలుదేరింది. అప్పటి వరకూ శాంతియుతంగా సాగిన తెలంగాణ విముక్తి పోరు కాస్తా కొమురయ్య అమరత్వంతో రక్తానికి రక్తం.. ప్రాణానికి ప్రాణం.. అనే నినాదంతో సాయుధ పోరాటంగా మారింది. కొమురయ్య మరణంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి జనం పోటెత్తడంతో దొరల గడీ నేలమట్టమైంది. కొమురయ్య త్యాగంతో మొదలైన పోరాటం హైదరాబాద్ రాష్ట్రవ్యాప్తంగా విస్తరించింది. ఆంధ్ర మహాసభ కమ్యునిస్టు పార్టీగా అవతరించింది. ఎందరో నేతలు రైతులతో భుజంభుజం కలిపి తుపాకులు పట్టారు. దున్నే వాడిదే భూమి నినాదం మార్మోగింది. లక్షల ఎకరాల భూమి లేని పేదలకు పంచబడ్డాయి.

## ప్రకాశం జిల్లా దివాకరపల్లి వద్ద రిలయన్స్ సీబీజీ ప్లాంట్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన

**రిలయన్స్ ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేసిన మంత్రి లోకేష్**

**రాష్ట్రంలో రూ.65వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్న రిలయన్స్, 2.50 లక్షల మందికి ఉపాధి**

**వెనుకబడిన ప్రకాశం జిల్లాలో పారిశ్రామిక వెలుగులకు శ్రీకారం**

రాష్ట్రంలో వెనుకబడిన ప్రకాశం జిల్లాలో పారిశ్రామిక వెలుగులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పీసీపల్లి మండలం దివాకరపల్లి గ్రామ సమీపంలో రిలయన్స్ న్యూ ఎనర్జీ సంస్థ ఏర్పాటుచేయనున్న ఇంటిగ్రేటెడ్ కంప్రెస్డ్ బయోగ్యాస్(సీబీజీ) ప్లాంట్ కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఏపీ, టీఎస్ మెంటర్ పీవీఎల్ మాధవరావు, రిలయన్స్ బయోఎనర్జీ సీఈవో హరీంద్ర కే.త్రిపాఠితో కలిసి భూమిపూజ చేశారు. దివాకరపల్లి వద్ద 475 ఎకరాల్లో, రూ.139 కోట్ల పెట్టుబడితో, 100 టన్నుల సామర్థ్యంతో రిలయన్స్ సంస్థ సీబీజీ ప్లాంట్ ను ఏర్పాటుచేస్తోంది. రిలయన్స్ రాష్ట్రవ్యాప్తంగా నెలకొల్పనున్న 500 సీబీజీ ప్లాంట్లలో భాగంగా తొలిప్లాంటుకు బుధవారం మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. రిలయన్స్ సంస్థ రాష్ట్రంలో రూ.65వేల కోట్ల పెట్టుబడితో ఈ ప్లాంట్లను స్థాపించనుంది. తద్వారా 2.50 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రిలయన్స్ దేశంలో 4 సీబీజీ హబ్ లను ఏర్పాటుచేయనుండగా అందులో ఒకటి ప్రకాశం జిల్లాలో ఏర్పాటుచేస్తోంది. ముందుగా ప్లాంట్ ఆవరణలోకి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు కూటమి ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ప్రతి ఒక్కరికి అభివాదం చేసుకుంటూ మంత్రి నారా లోకేష్ ముందుకు సాగారు.
ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయస్వామి, సీఎస్ కె.విజయానంద్, కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ఎమ్.అశోక్ రెడ్డి, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య యాదవ్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, దర్శి ఇంఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి, దర్శి మాజీ ఎమ్మెల్యే ఎన్. పాపారావు, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజి, స్టేట్ అగ్రికల్చర్ మిషన్ వైస్ ఛైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొడాలి నాని బైపాస్ సర్జరీ విజయవంతంగా జరగాలని కాంక్షిస్తూ

**- దేవాలయాల్లో పూజలు,చర్చిల్లో ప్రార్థనలు చేసిన వైకాపా నేతలు,అభిమానులు**

హృద్రోగ సమస్యలతో ముంబైలోని ఏషియన్ ఇన్స్టిట్యూట్ హార్ట్ హాస్పటల్లో బైపాస్ సర్జరీ చేయించుకుంటున్న మాజీ మంత్రి కొడాలి నాని శస్త్ర చికిత్స విజయవంతంగా జరగాలని కాంక్షిస్తూ, గుడివాడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కొడాలి నాని అభిమానులు పట్టణంలోని దేవాలయాల్లో పూజలు, చర్చిల్లో ప్రార్థనలు చేశారు.
మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం, నీలా మహల్ రోడ్ లోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవాలయంలో పూజలు చేసి నాయకులు ఒక్కో దేవాలయంలో నూటొక్క కొబ్బరికాయలు కొడుతూ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం రైల్వే స్టేషన్ రోడ్డులోని ఊఎ చర్చిలో నిర్వహించిన ప్రార్థనలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, ఎంపీపీ పెయ్యల ఆదాం, వెంపటి సైమన్ తదితర నాయకులు మీడియాతో మాట్లాడారు. శాసనసభ్యుడిగా గుడివాడ ప్రజలకు 20 ఏళ్లుగా కొడాలి నాని ఎన్నో సేవలు అందించారన్నారు. నేడు ప్రియతమ నాయకుడు కొడాలి నానికు హాస్పిటల్లో జరుగుతున్న బైపాస్ సర్జరీ, విజయవంతంగా జరగవాలని కాంక్షిస్తూ ఉదయం మసీదుల్లో ప్రార్థనలు, దేవాలయాల్లో పూజలు, చర్చిలో ప్రార్థనలు చేశామన్నారు. దేవుళ్ళ దీవెనలతో కొడాలి నాని సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకొని, ఆయురారోగ్యాలతో తిరిగి ప్రజా జీవితంలోకి రావాలని నాయకులు ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు
కొంకితల ఆంజనేయ ప్రసాద్, దుడ్డు చిన్న, లోయ రాజేష్ , అగస్త్యరాజు కృష్ణమోహన్, మాదాసు వెంకటలక్ష్మి, తోట రాజేష్, రమణ కుమార్, మూడెడ్ల ఉమా, హారిక, గుడ్లవల్లేరు రవి, షేక్ బాజీ, అలీ బేగ్ రమీజా,ఔఎ.మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ పామర్తి రామ్మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రియుడికోసం ముగ్గురు పిల్లలను చంపేసింది
## పెరుగన్నతినకుడా బతికిపోయిన భర్త

**సంగారెడ్డి: పెన్ పవర్:** అమీన్ పూర్ పిల్లల హత్య కేసులో సంచలన విషయాలు బయటపడ్డాయి.తల్లి రజిత ప్రియుడుతో బతకాలని ఆశతో పిల్లల్ని చంపింది. భర్త చెన్నైయ తోపాటు పిల్లల్ని చంపాలని ప్లాన్ వేసింది. పెరుగులో విషం కలిపి భర్త పిల్లల్ని చంపాలని ప్లాన్ చేసింది. అయితే చెన్నయ్య పెరుగు తినకుండా భోజనం చేసి డ్యూటీ కి వెళ్లాడు. విషంతో కూడిన పెరుగన్నం తినడంతో పిల్లలు ముగ్గురు మృతి చెందారు. భర్త బతికిపోయాడు. ఉదయం భర్త ఇంటికి రాగానే కడుపునొప్పి అంటూ రజీత నాటకమాడింది. అప్పటికే పిల్లలు మృతి చెందడంతో భార్యను ఆసుపత్రికి తీసుకువెళ్లాడు. ముగ్గురు పిల్లల్ని చంపిన రజితను పోలీసులు అరెస్టు చేసారు.ఇటీవల టెన్త్ క్లాస్ విద్యార్థుల గెట్ టూ గెదర్ పార్టీలో స్నేహితుడితో రజితకి పరిచయం ఏర్పడింది. చిన్ననాటి మిత్రుడితో రజీత వివాహేతర సంబంధాన్ని ఏర్పరచుకుంది. ప్రియుడితో కలిసి జీవించాలని ఘాతుకానికి పాల్పడింది. గత నెల 27న రాత్రి భోజనం చేసేటప్పుడు పెరుగులో విషపదార్థం కలిపింది. ముగ్గురు పిల్లలు సాయికృష్ణ(12), మధు ప్రియ(10), గౌతమ్(08) మృతి చెందారు. కడుపు నొప్పిగా ఉందని భార్య రజిత చెప్పడంతో భర్త చెన్నయ్య ఆస్పత్రిలో చేర్పించాడు. పోలీసులు మొదట భర్త చెన్నయ్యపై అనుమానం వ్యక్తం చేసారు. కానీ రజిత భాగోతం విచారణలో బయటపడింది.

## చర్చలకు సిద్ధం.. మావోయిస్టు లేఖ

**హైదరాబాద్: పెన్ పవర్:**వరుస ఘటనల్లో చావు దెబ్బ తిన్న మావోయిస్టు పార్టీ చర్చలకు ప్రతిపాదనలు పంపింది. ఛత్తీస్ ఘడ్ లో జరుగుతున్న ఓపరేషన్ కగార్ ను ఆపాలని కోరింది. , కేంద్ర ప్రభుత్వంతో చర్చలకు, పౌరహక్కుల సంఘాల నేతలు, ప్రజా స్వామికవాదులు, మేథావులు కృషి చేయాలని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కోరింది. ఈ మేరకు మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట ఒక లేఖ విడుదల అయింది.

## వివాహిత ఆత్మహత్య


**కూకట్ పల్లి: పెన్ పవర్:** కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ లో భర్త వేధింపులు తాళలేక గృహిణి ఆత్మహత్య చేసుకుంది. 2020 లో రజినీకాంత్ రెడ్డికి సౌజన్య కి వివాహం జరిగింది. వీరికి మూడు సంవత్సరాల బాబు వున్నాడు. తనను భర్త ,అత్త,మరిది శారీరకంగా, మానసికంగా వేధించారు అని మూడు పేజీల సూసైడ్ నోట్ లో సౌజన్య పేర్కొంది. కేపీహెచ్బీ 3 ఫేస్ లో తను ఉంటున్న ఇంట్లో ఫ్యాన్ కి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తల్లి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్థిక వనరుగా మారిన ఇప్పపువ్వు

# మన్ కీ బాత్ లో మోడీ ప్రస్తావన

**అదిలాబాద్, ఏప్రిల్ 2, పెన్ పవర్:** ఇప్పపువ్వు.. వేసవి కాలంలో మాత్రమే లభించే ప్రత్యేకమైన పువ్వు. ఈ పువ్వు ఆదివాసీలకు ఆర్థిక వనరుగా మారి జీవనోపాదినిస్తోంది. గత దశాబ్దం క్రితం ఈ ఇప్పపూలతో నాటు సారా తయారుచేసే వారే గిరిజనులు. ప్రభుత్వం సహాయ సహకారాలు అందించడంతో గిరిజన మహిళల రక్తహీనతను తగ్గించేందుకు ఇప్ప పువ్వుతో లడ్డూలను తయారు చేసేందుకు ముందుకొచ్చారు ఆదివాసీ గిరిజన మహిళలు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రంలో దేశంలోనే తొలిసారిగా 2020లో పైలట్ ప్రాజెక్టు కింద భీంబాయి సహకార సంఘం పేరిట ఇప్పపువ్వు లడ్డూల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో 1,845, కుమురం భీం అసిఫాబాద్ జిల్లాలో 817 మంది గిరిజన గర్భిణులకు ఈ ఇప్పపువ్వు లడ్డూలను అధికారులు అందించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆశ్రమ స్కూళ్లలో చదువుతున్న గిరిజన విద్యార్థినులకు ఈ లడ్డూలను సరఫరా చేస్తున్నారు. అధికారులు నెలకు దాదాపు 20 క్వింటాళ్ల ఇప్పపువ్వు లడ్డూలను భీంబాయి సంఘం నుంచి కొనుగోలు చేసి విద్యార్థినులకు అందిస్తున్నారుమన్ కీ బాత్‌లో ఈ విషయాన్ని మోదీ ప్రస్తావించడంతో సర్వత్ర ఇప్పపువ్వు లడ్డూ చర్చనీయాంశమైంది. ఆదిలాబాద్ జిల్లా సోదరీమణులు ఇప్పపువ్వుతో కొత్త ప్రయోగం చేశారన్నారు మోడీ. రకరకాల వంటలు చేస్తున్నారని.. వీటిని ప్రజలు చాలా ఇష్టంగా తింటున్నారని? వారి వంటల్లో ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయం, కమ్మదనం కనిపిస్తుందని ప్రదాని మోదీ ప్రశంసించారు. ప్రధాని ప్రశంసించడంపై భీంబాయి ఆదివాసీ మహిళా సంఘం అధ్యక్షురాలు కుమ్ర భాగుబాయి, ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో పరిశ్రమను విస్తరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఇప్పపువ్వుతో తయారు చేస్తున్న లడ్డూలను గిరిజన గర్భిణులు, బాలింతలు, రక్తహీనతతో బాధపడుతున్న వారికి కూడా అందజేస్తున్నారు. ఒక లడ్డూ 20 గ్రాముల బరువుంటుండగా.. కిలో లడ్డూల ధర రూ.300గా నిర్ణయించారు. కిలో లడ్డూ తయారీకి 400 గ్రాముల ఇప్పపువ్వులు, 190 గ్రాముల బెల్లం, 190 గ్రాముల పల్లీలు, 190 గ్రాముల నువ్వులు, 30 గ్రాముల కిస్మిస్, మంచి నూనెను కలిపి తయారు చేస్తారు. లడ్డూల తయారీ కోసం ముందుగా ఇప్పపువ్వును సేకరిస్తారు. సేకరించిన ఇప్పపువ్వును ఆరుబయట ఎండలో ఆరబెడతారు. ఆ తర్వాత వాటిని నూనెలో వేయిస్తారు. వేయించిన నువ్వులు, పల్లీలను దానికి జత చేసి చల్లబడ్డాక బెల్లం కూడా కలుపుతారు. ఈ పదార్థాలతో పాటు కిస్మస్, యాలకులు, మిరియాలపొడి కలిపి ఉండలుగా చుట్టి లడ్డూలు తయారు చేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని ఎక్స్ రోడ్ లో ఆదివాసి ఆహారం పేరిట ఆదివాసీ మహిళలు ఇప్పపువ్వు లడ్డు తయారీ కేంద్రాన్ని నడిపిస్తున్నారు. భీంబాయి ఆదివాసీ మహిళ సహకార సంఘం అధ్వర్యంలో ఈ లడ్డూ కేంద్రాన్ని 12 మంది ఆదివాసీ మహిళలు కలిసి నడిపిస్తున్నారు. టీం లీడర్ గా కుమ్ర భాగుబాయి దీన్ని ముందుకూ తీసుకెళ్తున్నారు. గత ఐదేళ్ల కిందట అప్పటి జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్ ఈ లడ్డూ కేంద్రానికీ సహకారం అందించారు. దీంతో ఆదివాసీ మహిళలు స్వయం ఉపాధిని పొందుతూ ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసి మహిళలలు నెలకొంటున్న రక్త హీనత సమస్యను సైతం దూరం చేస్తున్నారు. ఇప్పపువ్వు ఈ వేసవిలో వస్తుంది. వేసవిలో లభించే ఈ ఇప్పపువ్వులను ఆదివాసి మహిళలు వేకువజామున వెదురుబుట్టలలో సేకరించి ఇంటికి తీసుకొచ్చి ఎండలో ఆరబెట్టి ఈ ఇప్ప పూలతో రక రకాల వంటకాలు తయారు చేసుకొని తింటారు. ఈ ఇప్పపువ్వులను లడ్డు కేంద్రానికి సైతం విక్రయిస్తూ ఆదివాసీ మహిళలు ఉపాధిని సైతం పొందుతున్నారు. ఈ లడ్డులను ఆర్డర్లు ఉన్న చోట బాక్సులలో పెట్టి విక్రయిస్తున్నారు. ఈ లడ్డు తినడానికి ఎంతో కమ్మగా రుచికరంగా ఉంటుంది. ఈ రుచికరమైన ఇప్ప పువ్వు లడ్డులను తింటే మంచి బలం వస్తుంది, ఆరోగ్యానికి ఎంతో బాగుంటుంది. ముఖ్యంగా మహిళలకు ఉన్న రక్త హీనత సమస్య బాగుపడుతుంది. ఈ లడ్డూ తింటే రక్తం వృద్ధి చెందుతుంది. ఆదివాసీ మహిళల స్వయం కృషిని అభినందిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పలు సంస్థలు అవార్డులను సైతం అందించారు. 2023లో ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆది మహోత్సవ్ నేషనల్ ట్రైబల్ ఫెస్టివల్ కార్యక్రమంలో.. స్కిల్ డెవలప్‌మెంట్.. ఇక్రిశాట్, జిల్లా కలెక్టర్ ఐటిడిఎ పిఓలు అవార్డులను అందజేశారు. ఇదే విషయాన్ని ఉగాది పర్వదినం సందర్భంగా ప్రదాని నరేంద్ర మోదీ ఇప్పపువ్వు లడ్డూపై ప్రశంసలు కురిపించారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం తరఫున జార్ఖండ్ రాష్ట్రానికి వెళ్లి ఇప్పపువ్వు లడ్డు వంటకాల తయారీ గురించి అక్కడి ప్రజలకు అవగాహన కలిగించారు భీంబాయి సంఘం సభ్యులు. ఇప్పపువ్వులతో శరీరానికి ఎంతో మేలని, ఈ లడ్డు తినడం వల్ల కండరాలు బలంగా ఉండడంతో పాటు మోకాళ్ళ నొప్పులు రక్తహీనత మొదలైన వ్యాధులను నియంత్రిస్తుందని రక్తం వృద్ధి చెందుతుందని ఇక్రిశాట్ పరిశోధనలోను వెల్లడైందని తెలిపారు. ఆదివాసీ మహిళల కృషిని, వారు తయారుచేసిన పోషకమైన లడ్డూలను ప్రధానమంత్రి మోదీ ప్రశంసించారు. ఇది వారి స్వయం ఉపాధికి ఉదాహరణ మాత్రమే కాదు, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఆదిలాబాద్‌కు చెందిన ఈ గిరిజన మహిళల విజయగాథ స్థానిక వనరులను ఉపయోగించడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను ఎలా సృష్టించవచ్చో, సమాజంలో సానుకూల మార్పును ఎలా తీసుకురావచ్చో చూపిస్తుందని ప్రధాని మోదీ కొనియాడారు.

# బ్రహ్మోత్సవాలకు సిద్ధమౌతున్న భద్రాచలం



**ఖమ్మం, ఏప్రిల్ 2, పెన్ పవర్:** దక్షిణ అయోధ్య భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో కల్యాణ బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం చేస్తున్నారు ఆలయ అధికారులు. రామయ్య కల్యాణం ఊరూవాడా నిర్వహించినా కానీ భద్రాచలంలో జరిగే వేడుక ప్రత్యేకతే వేరు. 16వ శతాబ్దంలో పోకల దమ్మక్క అనే భక్తురాలు ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రదేశంలో తాటాకు పందిరి వేసి స్వామివారికి పూజలు చేసింది. ఆ ప్రాంతంలోనే కంచర్ల గోపన్న 1674లో ఆలయాన్ని నిర్మించారు.

స్వామివారి దర్శన వేళలు

ఏ తెల్లవారుజామున 4.30 గంటలకు సుప్రభాత సేవతో స్వామిని మేల్కొలుపుతారు... ఈ సేవలో పాల్గొనాలి అనుకుంటే రూ.200 టికెట్

ఏ ఉదయం 5.30 నుంచి 7.00 గంటల వరకు బాలభోగం నివేదిస్తారు

ఏ ఉదయం 8.30 నుంచి 9.30 గంటల వరకు సహస్ర నామార్చన – ఈ సేవకు దంపతులకు ప్రవేశం ఉంటుంది. టికెట్ రూ. 200

ఏ మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 వరకు ఆలయ తలుపులు మూసి ఉంచుతారు

ఏ మధ్నాహ్నం 3 నుంచి రాత్రి 9.30 వరకు భక్తులకు దర్శనాలు కల్పిస్తారు

ఏ రాత్రి 7 గంటలకు దర్బారు సేవ జరుగుతుంది.. ఈ సేవను చూసేందుకు రూ.100 టికెట్ పై ప్రత్యేక దర్శనం ఉంటుంది

ఏ టికెట్లు లేనివారుంటే పడమర మెట్లవైపు నుంచి రాజగోపురం గుండా మూలవిరాట్టును దర్శించుకోవచ్చు. స్థానికులకు మంగళ, బుధ, గురువారాల్లో సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు తమ గుర్తింపు కార్డుతో 100 రూపాయల టికెట్ మార్గంలో ఉచిత దర్శనం చేసుకోవచ్చు.

ఏ పర్ణశాల సందర్శించే భక్తులకు 60 ఏళ్లు దాటిన వృద్ధులతో పాటూ చంటి పిల్లల తల్లులకు, దివ్యాంగులు ప్రత్యేక దర్శనం కల్పిస్తారు. భద్రాచలం నుంచి ౧ఉూఖీఅ బస్సులు, ప్రైవేట్ వాహనాల్లో చేరుకోవచ్చు.

ఏ ప్రముఖుల ప్రొటోకాల్ దర్శనాల కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు

శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో నిర్వహించే పూజల వివరాలన్నీ మొత్తం ఆన్‌లైన్‌లో (ఫ్టబిబిజూబ:ఎఫ్టజీటతీజీటతీతిబివఎజూశ్రీవ.బివశ్రీజీనిణజీనిజీ.ణనీల.తిని) అందుబాటులో ఉంచారు. సేవా టికెట్లు ఆన్‌లైన్లో తీసుకోవచ్చు.

ఏ రూ.100 టికెట్‌పై ఉదయం 7 గంటలకు (ఆదివారం మినహా) భద్రుడి మండపంలో నిర్వహించే అభిషేకంలో పాల్గొనవచ్చు. ప్రతి ఆదివారం ఉదయం 7 నుంచి 8 వరకు మూలవరుల అభిషేకంలో రూ.1,500 టికెట్‌పై పాల్గొనవచ్చు.

ఏ ప్రతి మంగళవారం ఉదయం 8.30కి ఆంజనేయుడికిస్వామి అభిషేకంలో, ప్రతి శుక్రవారం ఉదయం 8.30 గంటలకి లక్ష్మీతాయారు అమ్మవారికి నిర్వహించే అభిషేకంలో, శనివారం శ్రీయోగానంద లక్ష్మీ నరసింహ స్వామి అభిషేకంలో ఒక్కోదానికి రూ.100 టికెట్‌పై పాల్గొనవచ్చు.

శాశ్వత సేవలు

15,000 చెల్లించి ఏడాదిలో సీతారాముల కల్యాణంలో పాల్గొనవచ్చు ( శ్రీరామనవమి మినహా)

3 లక్షలు చెల్లించి వస్త్రాలంకరణ సేవలో పాల్గొనవచ్చు

15 వేలు చెల్లించి ఏడాదిలో ఓసారి పుష్యమి నక్షత్రం రోజున శాశ్వత పట్టాభిషేకం చేయించవచ్చు

1,116 చెల్లించి అన్నదానం, 5,116 చెల్లించి భక్తులకు ప్రసాద వితరణ చేయించవచ్చు

భద్రాచలం వెళ్లే భక్తులకు వసతి సౌకర్యాల విషయానికొస్తే..రామాలయానికి 200 రూములు – నాన్ ఏసీ రూమ్స్ కి రోజుకి 448 నుంచి 896 ... ఏసీ రూమ్స్ కి రూ.1,456, కాటేజీకి రూ.2,240 ఉంది. వీటిని ఆన్‌లైన్‌లో కానీ నేరుగా కానీ బుక్ చేసుకోవచ్చు

# డెడ్ స్టోరేజీకి చేరిన మూసి నది

**నల్గొండ, ఏప్రిల్ 2, పెన్ పవర్:** ఉమ్మడి నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్ తర్వాత అతిపెద్ద సాగు, తాగునీటి వనరుగా ఉన్న మూసీ రిజర్వాయర్ లో నీరు అడుగంటింది. జిల్లాలో వర్షాలు సరిగ్గా పడకపోవడం, వేసవిలో ఎండలు తీవ్రం కావడం, ఆయకట్టులో రెండు సీజన్లలో పంట సాగుకు నీటిని విడుదల చేయడంతో మూసీ రిజర్వాయర్లో రోజురోజుకూ నీటిమట్టం తగ్గుతోంది. 645 అడుగుల గరిష్ట నీటిమట్టం గల మూసీ రిజర్వాయర్ ప్రస్తుతం 622 అడుగులకు పడిపోయింది. ఆయకట్టులో యాసంగి వరి పంటలు కోతకు రావడంతో ఇటీవల కాల్వలకు నీటి విడుదల నిలిపివేశారు. మూసీ ప్రాజెక్టుకు లీకేజీల సమస్య వేధిస్తుంది. పూడిక తీయకపోవడంతో క్రమంగా నీటి నిల్వ సామర్థ్యం 4 టీఎంసీల నుంచి ఒక్క టీఎంసీకి పడిపోయింది. మరోవైపు ఉన్న నీటి నిల్వలో ఆవిరి, సీపేజీ, లీకేజీ రూపంలో ప్రతిరోజూ 30 క్యూసెక్కుల నీరు వృథా అవుతోంది. ఆయకట్టులో ప్రస్తుత యాసంగి సీజన్ కు సంబంధించి వరి పంట కోతకు రావడంతో ఒకట్రెండు రోజుల్లో కాల్వలకు నీటి విడుదలను నిలిపివేయనున్నారు. 4.46 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం గల మూసీ రిజర్వాయర్లో ప్రస్తుతం 0.75 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంది. ప్రస్తుతం ప్రాజెక్ట్ లో 622 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా మరో ఎనిమిది అడుగుల నీరు తగ్గితే నీటిమట్టం డెడ్ స్టోరేజీకి చేరుకుంటుంది. 615(0.5 టీఎంసీలు) అడుగులకు నీటిమట్టం చేరితే ఒండ్రుతో కూడిన నీరు మాత్రమే రిజర్వాయర్లో ఉంటుంది. కనీసం పశువులు తాగేందుకు కూడా వీలుండదు. మరో రెండు నెలలు గడిస్తే గాని వర్షాలు కురిసి రిజర్వాయర్లో లోకి నీరు వచ్చే అవకాశం లేదు. అప్పటివరకు ప్రాజెక్టులో నీరు పూర్తిగా అడుగంటే ప్రమాదముందని అధికారులు అంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత యాసంగి సీజన్ వరి పంట చేతికొచ్చే వరకు నీరందిస్తారోలేదోనని ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. మూసీ ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల ద్వారా ఆయకట్టులో పరిధిలోని నకిరేకల్, సూర్యాపేట, మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గాల్లో 42 గ్రామాల్లో 33 వేల ఎకరాల భూములకు సాగునీరు అందుతుంది. గతేడాది జూన్లో మూసీ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండడం వల్ల వానాకాలం, యాసంగి సీజన్లో రెండు పంటలకు నీటిని విడుదల చేశారు. గత డిసెంబర్ 20 నుంచి యాసంగి పంట సాగుకు మూసీ కుడి, ఎడమ కాల్వలకు అధికారులు మొదటి విడత నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం రెండు కాల్వలకు చివరిదైన నాలుగో విడత నీటి విడుదల కొనసాగుతోంది. కుడి కాల్వకు 201 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 147 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

## కాలువలో మహిళ మృతదేహం

**వికారాబాద్: పెన్ పవర్:** పెద్దేముల్ మండల కేంద్రంలో పెద్ద కానల్ వద్ద గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం అయింది. మహిళ ఒంటిపై ముఖంపై కాల్చిన గాయాలు. వున్నాయి. దుండగులు హత్య చేసి నీటి కాలువలో పడేసినట్టుగా అనుమానాలు వున్నాయి. పెద్దముల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## ఉప్పల్ స్టేడియంను ముట్టడించిన యూత్ కాంగ్రెస్

**హైదరాబాద్: పెన్ పవర్:** హెచ్ సి ఏ వైఖరిని నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్ ఆధ్వర్యంలో ఉప్పల్ క్రికెట్ స్టేడియం ను యూత్ కాంగ్రెస్ నాయకులు ముట్టడించారు. హెచ్ సి ఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావును వెంటనే సస్పెండ్ చేయాలని నినాదాలు చేసారు.

## బిఆర్ఎస్ నాయకునికి నివాళులు అర్పించిన పెద్ది

**నర్సంపేట ఏప్రిల్ 2: పెన్ పవర్:** బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు మున్సిపల్ 16 వ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమతి వెల్పుగొండ పద్మ భర్త వెల్పుగొండ రాజు అనారోగ్యంతో మరణించగా అతని పార్థివ దేహానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చిన పెద్ది పార్టీ ఎల్లప్పుడు కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి పట్టణ పార్టీ అద్యక్షులు నాగేల్లి వెంకట్ నారాయణ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్,మునిగాలా వెంకట్ రెడ్డి క్లస్టర్ బాధ్యులు, మాజీ కౌన్సిలర్లు, యూత్ అద్యక్షులు, ఎస్సీ సెల్ అద్యక్షులు,పట్టణ పార్టీ బాధ్యులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్ లు సత్ప్రవర్తనతో మెలగాలి పెద్దపల్లి డీసీపీ కరుణాకర్

**పెద్దపల్లి ప్రతినిధి: పెన్ పవర్:** రౌడీషీటర్ లు సత్ప్రవర్తనతో ఉండాలని పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పెద్దపల్లి సర్కిల్ పరిధిలోని పలువురు రౌడీషీటర్ లకు కౌన్సెలింగ్ చేశారు. చట్ట పరిధిలో నడుచుకోవాలని, ఇతరులకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిసిపి తెలిపారు. క్రిమినల్ కేసుల్లో రౌడీషీటర్ లు తల దూర్చితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశం లో పెద్దపల్లి ఏసీపీ కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐలు లక్ష్మణ్ రావు, మల్లేశం, లక్ష్మణ్, స్వామిలు, పోలీసులు పాల్గొన్నారు.

## ధర్మ పరిరక్షణకు సనాతన హిందూ ధర్మమే మార్గం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శాంతానందస్వామి

**పెద్దపల్లి ప్రతినిధి: పెన్ పవర్:** ధర్మ పరి రక్షణకు సనాతన హిందూధర్మమే సర్వజగద్రక్ష అని శ్రీశ్రీశ్రీ శాంతానందస్వామి అన్నారు. విశ్వహిందూ పరిషత్ ఆద్వర్యంలో బజరంగదళ్ చేపట్టిన వీరహనుమాన్ విజయ యాత్ర ఆయన ప్రసంగిస్తూ, ధర్మరక్షణ కొరకు ప్రతీ ఒక్కరు హనుమంతుడివలే కదలాలని పిలుపునిచ్చారు. సనాతన హిందూ ధర్మమే ప్రపంచానికి మూల దారమని అభివర్ణించారు. విశ్వవ్యాప్తంగా సనాతన హిందూ ధర్మం వేగంగా విస్తరిస్తోందని, బలమైన ప్రాచీన మూలాలే ఇందుకు కారణమని పేర్కొన్నారు. అనేక యేళ్ళపాటు హిందూధర్మం పట్ల విషాన్ని చిమ్మిన పాలకుల అసలు నిజస్వరూపం బయటపడుతోందన్నారు. హిందూ ధర్మాన్ని మరిన్ని తరాలకు అందించేలా తమ కార్యచరణ ఉండబోతుందన్నా రు. బజరంగదళ్ చేపట్టిన వీరహనుమాన్ విజయయాత్రతో పట్టణ మంతా మారుమ్రోగి పోయింది. జిల్లా వ్యాప్తంగా భారీగా తరలివచ్చిన కార్యకర్తలతో పట్టణం కాశాయవర్ణంగా మారింది. శోభాయాత్ర సందర్భంగా హనుమంతుడి ఉత్సవమూర్తి ప్రత్యేకంగా నిలిచింది. కార్యకర్తలు భారీగా తరలిరావడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ శోభాయాత్రలో జిల్లా అధ్యక్షుడు స్వరూప్ కిరణ్ గౌడ్, కార్యదర్శి నాగులమల్యాల సత్యం, రాష్ట్ర నాయకులు అయోధ్య రవి, నగర కార్యదర్శి కొట్టె మహేందర్, బజరంగదళ్ జిల్లా కన్వీనర్ సంపత్ యాదవ్, బజరంగదళ్ పెద్దపల్లి నగర కన్వీనర్ బోలవేన మణిదీప్ యాదవ్, వేల్పుల రమేష్, సత్సంగ ప్రముఖ్ బొమ్మకంటి రవికుమార్, పెరిక శ్రీను, పొలం మహేష్, రైతు రాకేష్, గాండ్ల అభిరామ్, గుమ్మడి వంశీ, అఖిల్, గుమ్మడి సిద్దు, సాయి, బిజెపి నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, పల్లె సదానందం, బెజ్జంకి దిలీప్ కుమార్, జంగా చక్రధర్ రెడ్డి, పెండ్యాల కరుణాకర్, వెళ్ళంపల్లి శ్రీనివాస రావు, పర్శ సమ్మయ్య, మౌటం నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో పోలీసుల స్పెషల్ డ్రైవ్



**మిర్యాలగూడ: పెన్ పవర్:** మిర్యాలగూడలో పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ లో భాగంగా ఐసోలేటెడ్ ప్రదేశాలలో తనిఖీలు జరిపారు. ప్రధాన రహదారులలో వెహికిల్ చెకింగ్, గంజా టెస్టింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్లపై పరీక్షలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని 21వాహనాలను సీజ్ చేసారు. ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవంటూ హెచ్చరించారు.

## ఇది రాజ్యాంగ వ్యతిరేక బిల్లు వై ఎస్ షర్మిల

**విజయవాడ: పెన్ పవర్:** ముస్లింలకు రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్చను హరించడానికే వక్ఫ్ సవరణ బిల్లు. ఇది మైనారిటీలను అణిచివేసే కుట్ర. రాజ్యాంగ వ్యతిరేక బిల్లని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి అన్నారు. దేశ వ్యాప్తంగా ముస్లింల మనోభావాలు దెబ్బతీయడమే నియంత మోడీ అజెండా. పార్లమెంట్ ముందుకు సవరణ బిల్లు రావడం అంటే ఈ దేశానికి ఇవ్వాళ బ్లాక్ డే. దేశ చరిత్రలో ఒక మాయని మచ్చగా మిగిలిపోయే ఒక చర్య. ఈ బిల్లు ద్వారా మత విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పా మరొకటి కాదు. వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేయడం కోసమే ఈ పన్నాగామని అన్నారు.

దేవుడికి ఇచ్చిన ఆస్తిని కాజేసి మోడీ బినామీలకు, మోడీ దోస్తులకు వక్ఫ్ ఆస్తులను దారాదత్తం చేసే కుట్ర. వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ దేశంలో 20 కోట్ల మంది ముస్లింలు ఆందోళనలు చేస్తున్నా. వారి వేదన వినకుండా బిల్లును చట్టసభల్లో ప్రవేశపెట్టడం ప్రజాస్వామ్య విద్రోహ చర్య. వారి ఆవేదనను పరిగణనలోకి తీసుకోకపోవడం మోడీ నియంతృత్వ విధానానికి నిదర్శనం. వక్ఫ్ ఆస్తుల పర్యవేక్షణ కలెక్టర్లకు అప్పగించడం, వక్ఫ్ బోర్డులో అన్యమత సభ్యులను నియమించడం, వక్ఫ్ ఆస్తులు 12 ఏళ్ళుగా ఎవరి అధీనంలో ఉంటే వారివే అనడం, 300 ఏళ్ల క్రితం నాటి ఆస్తులకు ఇప్పుడు డాక్యుమెంట్ లు అడగడం, వక్ఫ్ బోర్డుకి భూములు వితరణ చేయాలంటే 5 ఏళ్లు ఇస్లాం ధర్మాన్ని ఆచరించాలని.. – నిబంధన పెట్టడం అంటే ముస్లింల మనోభావాలను దెబ్బతీసే వ్యతిరేక చర్యలేనని అన్నారు. మైనారిటీల ప్రయోజనాలను దెబ్బతీసే బిల్లుకు టీడీపీ,జనసేన పార్టీలు మద్దతు పలకడం దారుణం. ఇది అత్యంత శోచనీయం. టీడీపీ సెక్యులర్ పార్టీ ముసుగు తొలిగింది. చంద్రబాబు మోసం బయటపడింది.

## యోగి వర్సెస్ స్టాలిన్...

**లక్నో, ఏప్రిల్ 2, పెన్ పవర్:** జాతీయ విద్యా విధానంలోని త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మధ్య వివాదం తీవ్రరూపం దాల్చింది. ఈ నేపథ్యంలో ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీలోని కొన్ని పాఠశాలల్లో తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, బెంగాలీ, మరాఠీ వంటి భాషలను బోధిస్తున్నామని, దీనివల్ల ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలు సృష్టిస్తున్నామని ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. 'ఇలా చేయడం వల్ల రాష్ట్రం చిన్నదైపోతుందా?' అని ప్రశ్నిస్తూ, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్‌పై విమర్శలు గుప్పించారు. స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం స్టాలిన్ త్రిభాషా విధానాన్ని వ్యతిరేకిస్తున్నారని, ఇది యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తుందని ఆరోపించారు.యోగి వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత కార్తీ చిదంబరం స్పందించారు. 'యూపీలో తమిళం బోధించే ఉపాధ్యాయులు ఎంత మంది ఉన్నారు? తమిళం నేర్చుకునేందుకు ఎంత మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు?' అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. తమిళనాడు విద్యార్థులు హిందీని తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన అవసరం లేదని, రాష్ట్రానికి వచ్చే కార్మికులు తమిళం నేర్చుకోవాలని, హిందీని బలవంతంగా రుద్దే ఆలోచనను విరమించాలని ఆయన డిమాండ్ చేశారు.త్రిభాషా విధానంపై యోగి, స్టాలిన్ మధ్య ఇటీవల మాటల యుద్ధం తీవ్రమైంది. స్టాలిన్ ఓటు బ్యాంకు భయంతోనే ఈ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారని యోగి విమర్శించగా, స్టాలిన్ దీనిని 'పొలిటికల్ డార్క్ కామెడీ'గా అభివర్ణించి ఎద్దేవా చేశారు. ఔఇఖ?2020లోని త్రిభాషా సూత్రం ప్రకారం, విద్యార్థులు మూడు భాషలు నేర్చుకోవాలి, అందులో రెండు జాతీయ భాషలు ఉండాలని కేంద్రం చెబుతోంది. అయితే, హిందీని బలవంతంగా రుద్దడానికే ఈ విధానం తెచ్చారని తమిళనాడు వంటి రాష్ట్రాలు ఆరోపిస్తున్నాయి.వివాదం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. భాషా విధానం రాజకీయ, సాంస్కృతిక సున్నితత్వాలను తాకుతుండటంతో, ఈ అంశంపై రాష్ట్రాలు, కేంద్రం మధ్య సమన్వయం కీలకంగా మారింది. త్రిభాషా విధానం విద్య, ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుందా లేక భాషా వివాదాలను మరింత రెచ్చగొడుతుందా అనేది చూడాల్సి ఉంది.

## 38 సొరంగాలు.. 927 వంతెనలు దాటుకుంటూ..

### వందే భారత్ ట్రైన్

**శ్రీనగర్, ఏప్రిల్ 2, పెన్ పవర్:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏప్రిల్ 19న కాత్రా నుండి కాశ్మీర్‌కు మొదటి వందే భారత్ రైలును జెండా ఊపి ప్రారంభించనున్నారు. దీనితో 272 కి.మీ. పొడవైన ఉధంపూర్–శ్రీనగర్–బారాముల్లా రైలు లింక్ ప్రాజెక్ట్ పూర్తవుతుంది. జమ్మూ రైల్వే స్టేషన్‌లో మరమ్మత్తు, పునరుద్ధరణ పనులు జరుగుతున్నందున జమ్మూ–కాత్రా–శ్రీనగర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ మొదట కాత్రా నుండి నడుస్తుంది. రైలు లింక్ ప్రాజెక్ట్ గత నెలలో పూర్తయిందని అధికారులు తెలిపారు. జనవరిలో కాత్రా– కాశ్మీర్ మధ్య రైలు సేవను రైల్వే భద్రతా కమిషనర్ ఆమోదించారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ జమ్మూ అండ్ శ్రీనగర్ మధ్య ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుందని, ఈ ప్రాంతానికి ఆధునిక, సమర్థవంతమైన రైలు సేవలను అందిస్తుందని అధికారులు చెబుతున్నారు.దీని గురించి కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏప్రిల్ 19న ఉధంపూర్ చేరుకుంటారు. ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెనను ఆయన సందర్శించి ప్రారంభిస్తారు. దీని తర్వాత ఆయన కాత్రా నుండి వందే భారత్ రైలును జెండా ఊపి ప్రారంభిస్తారని అన్నారు. దీనితో కాశ్మీర్‌కు ప్రత్యక్ష రైలు కనెక్టివిటీ కోసం చాలా కాలంగా ఉన్న డిమాండ్ నెరవేరుతుంది. ప్రస్తుతం లోయలోని సంగల్దాన్, బారాముల్లా మధ్య, అలాగే కాత్రా నుండి దేశవ్యాప్తంగా ఉన్న గమ్యస్థానాలకు మాత్రమే రైలు సేవలు నడుస్తున్నాయని తెలిపారు.

కాశ్మీర్‌ను రైలు ద్వారా అనుసంధానించే ప్రతిష్టాత్మక ప్రాజెక్టు 1997లో ప్రారంభమైందని అధికారులు తెలిపారు. కానీ భౌగోళిక, భౌగోళిక, వాతావరణ సంబంధిత సవాళ్ల కారణంగా దీని పూర్తి ఆలస్యం అయింది. ఈ ప్రాజెక్టులో మొత్తం 119 కి.మీల పొడవునా 38 సొరంగాలు ఉండగా, వీటిలో 12.75 కి.మీల మేర నిర్మించిన టీ–49 సొరంగం అత్యంత పొడవైనది. అలాగే, ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో 927 వంతెనలు సైతం ఉన్నాయి. వీటిలో చీనాబ్ నదిపై నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన రైల్వే వంతెన కూడా ఉంది. దీని ఎత్తు 359 మీటర్లు కాగా, పారిస్‌లోని ప్రఖ్యాత ఐఫిల్ టవర్‌తో పోలిస్తే దీని ఎత్తు 35 మీటర్లు ఎక్కువ.

## తీవ్రరూపం దాలుస్తున్న హెచ్ సీయూ భూముల వివాదం

**హైదరాబాద్, ఏప్రిల్ 2, పెన్ పవర్:** సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే.. ప్రభుత్వానికి భూముల వేలం వేయక తప్పని పరిస్థితి. ఎప్పటి నుంచో ఈతతంగం జరుగుతుంది. ఇది కొత్తేమీ దకాదు. కాకుంటే ఇది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అని విద్యార్థులు ఆందోళనకు దిగడం, దీనికి రాజకీయ రంగు పులుము కోవడంతో ఒకింత ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ హెచ్.ఎం.డీ.ఏ పరిధిలోని భూములను విక్రయించడంతో పాటు వేలం వేయడం ద్వారా వచ్చిన అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా వినిపిస్తుంది. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హాఆమీలను అమలు చేయాలంటే అవసరమైన నిధులు అవసరం. హెచ్.సి.యూ భూములను ఇంచు కూడా తీసుకోలేదు కేంద్రం నుంచి నిధులు అందక.... ఇటు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉండటంతో కేంద్రం నుంచి అంత సహకారం అందదన్నది అందరికీ తెలిసిందే. ప్రత్యేక నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదలయ్యే అవకాశాలు లేవు. ఇక ఆదాయాన్ని పెంచుకునేందుకు కూడా ప్రజలపై పన్నుల భారాన్ని పెంచాలన్నా అది ప్రభుత్వానకి చెడ్డపేరు తెస్తుందన్న భావన కాంగ్రెస్ నేతల్లో ఉంది. ఇటు ప్రజలపై ఛార్జీల భారం మోయలేక, అటు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాక పోవడంతో హామీలను అమలు చేయాలన్నా ప్రభుత్వానికి భూముల వేలం తప్పని సరి. అయితే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి పక్కనే ఉన్న భూముల జోలికి పోవడమే ఇప్పుడు ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారింది. కొద్ది రోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. వారంతా హెచ్.సి.యూకి చెందిన భూములను ఎలా విక్రయిస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. అయితే ఇది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందని భూములు కావని, గతంలోనే ప్రభుత్వానికి ఈ భూముల బదలాయింపు జరిగిందని, న్యాయస్థానాల్లో కూడా కేసులు నడిచాయని ప్రభుత్వ గుర్తు చేస్తుంది. గత రెండు రెండో రోజుల నుంచి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలో జేసీబీలు చదును చేస్తుండటంతో విద్యార్థులు ఆందోళనకు దిగారు. వీరికి బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తోడయ్యారు. దీంతో ఇది ప్రభుత్వానికి తలనొప్పిగా మారి చికాకును కల్గిస్తుంది. అందువల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులుతో సమావేశమయై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదంపై ఆయన సమీక్ష జరిపారు. ప్రజా సంఘాలతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కూడా సమావేశమై వారికి ఈ భూముల బ్యాక్ గ్రౌండ్ ను వివరించే ప్రయత్నం చేశారు. ఇవి ప్రభుత్వానికి చెందిన భూములు కావడంతోనే తాము వేలం వేయడానికి నిర్ణయించామని, కంచె గచ్చిబౌలిలో గతంలో ఈ స్థలం ప్రభుత్వానికి హెచ్.సి.యూ స్వాధీనం చేయడంతో దానికి ప్రత్యామ్నాయంగా భూమిని కూడా కేటాయించినట్లు గుర్తు చేశారు. మొత్తం మీద ఆదాయం పెంచుకోవాలన్న కాంగ్రెస్ సర్కార్ ప్రయత్నానికి రాజకీయ పార్టీలు గట్టిగానే అడ్డుకుంటున్నాయి. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# సుహాసినికే టీడీపీ పగ్గాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 2, పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీని మరో 50 ఏళ్ల పాటు ముందుకు తీసుకెళ్లాలి అన్నది చంద్రబాబుప్లాన్. తన వయసు రీత్యా ఆయన భవిష్యత్తు ప్రణాళిక వేస్తున్నారు. నారా లోకేష్ ను ప్రమోట్ చేస్తూనే.. నందమూరి కుటుంబాన్ని కొలుపుకేల్లాలని భావిస్తున్నారు. తద్వారా తెలుగుదేశం పార్టీ భవిష్యత్తును తీర్చిదిద్దే పనిలో పడ్డారు చంద్రబాబు ఏపీ రాజకీయాల్లో నందమూరి కుటుంబానికి ప్రత్యేక స్థానం. అటు వెండితెరను సైతం ఏలింది ఆ కుటుంబం. అయితే ఇప్పుడు నందమూరి కుటుంబం నుంచి సరైన రాజకీయ ప్రాతినిధ్యం లేదు. అదే ఆ కుటుంబ అభిమానులకు లోటు. తెలుగుదేశం పార్టీలో నందమూరి కుటుంబం ప్రాతినిధ్యం పెరగాలన్నది వారి నుంచి వస్తున్న డిమాండ్. అయితే దీనిని పరిగణలోకి తీసుకున్నారట చంద్రబాబు. అందుకే నందమూరి కుటుంబానికి కీలక బాధ్యతలు అప్పగించేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం. మరోవైపు నందమూరి కుటుంబంలో ఉన్న విభేదాలు ఒక్కొక్కటి సమసి పోతుండగా.. తామంతా ఒక్కటేనని చెప్పేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. మొన్నటికి మొన్న నారా లోకేష్ జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీ తో హల్చల్ చేశారు. అది మరవక ముందే నందమూరి కళ్యాణ్ రామ్ టిడిపి జెండా చేత పట్టుకొని సందడి చేశారు. తద్వారా విభేదాలు అన్నవి ఊహాగానాలే తప్ప.. నిజం కాదని తేల్చి చెప్పే ప్రయత్నం చేశారు.గత కొద్దిరోజులుగా నందమూరి యువ హీరోలు జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ లు తెలుగుదేశం పార్టీకి దూరంగా ఉన్నారు. అదే సమయంలో నందమూరి బాలకృష్ణ సైతం వారిని పట్టించుకున్న దాఖలాలు లేవు. వారి ప్రస్తావన కూడా తేవడానికి ఆయన ఇష్టపడడం లేదు. విభేదాలు తారాస్థాయికి చేరిపోయాయి అన్నది పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే బాలకృష్ణకు పద్మ అవార్డు లభించింది. బాల బాబాయ్ అంటూ జూనియర్ ఎన్టీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. కళ్యాణ్ రామ్ అయితే తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. తెలుగుదేశం పార్టీని మరో 50 ఏళ్ల పాటు ముందుకు తీసుకెళ్లాలి అన్నది చంద్రబాబు ప్లాన్. తన వయసు రీత్యా ఆయన భవిష్యత్తు ప్రణాళిక వేస్తున్నారు. నారా లోకేష్ ను ప్రమోట్ చేస్తూనే.. నందమూరి కుటుంబాన్ని కొలుపుకేల్లాలని భావిస్తున్నారు. తద్వారా తెలుగుదేశం పార్టీ భవిష్యత్తును తీర్చిదిద్దే పనిలో పడ్డారు చంద్రబాబు. ప్రస్తుతం సినిమాల్లో బిజీగా ఉన్నారు జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్. వారిని ఇబ్బంది కలిగించకుండా నందమూరి కుటుంబాన్ని ఉపయోగించుకోవాలన్నదే చంద్రబాబు వ్యూహంగా తెలుస్తోంది.

తెలంగాణలో టిడిపిని బలోపేతం చేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. 2023 ఎన్నికలకు ముందు తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా కాసాని జ్ఞానేశ్వర్ ఉండేవారు. అయితే ఆ ఎన్నికల్లో టిడిపి పోటీ చేయకపోవడాన్ని నిరసిస్తూ ఆయన పార్టీ నుంచి బయటికి వెళ్లిపోయారు. అప్పటినుంచి తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు పదవి ఖాళీగా ఉంది. ఆ పదవిని నందమూరి కుటుంబానికి ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నందమూరి హరికృష్ణ కుమార్తె సుహాసిని కి బాధ్యతలు అప్పగించాలని భావిస్తున్నట్లు సమాచారం. ఆమె 2018 ఎన్నికల్లో టిడిపి తరఫున కూకట్పల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. పార్టీలో చాలా యాక్టివ్ గా ఉంటూ వచ్చారు. అందుకే ఆమెకు బాధ్యతలు అప్పగించడం ద్వారా నందమూరి కుటుంబాన్ని కలుపుతున్నట్లు సంకేతాలు ఇవ్వనున్నారట చంద్రబాబు. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# ప్రమాదమే... హత్య కాదంటున్న పోలీసులు

**రాజమండ్రి, ఏప్రిల్ 2, పెన్ పవర్:** తూర్పు గోదావరి జిల్లాలో పాస్టర్ ప్రవీణ్ మృతిపై మిస్టరీ ఇంకా వీడలేదు. అయితే ఆయన హైదరాబాద్ నుంచి రాజమండ్రికి బుల్లెట్ పైన రావడంతో విజయవాడ వచ్చేసరికి నీరసంగా కనిపించారని ట్రాఫిక్ ఎస్ఐ సుబ్బారావు తెలిపారు. ఆయన మీద వస్తున్న ఆరోపణలను ఎస్ ఐ సుబ్బారావు కొట్టిపారేశారు. ఎండకు దూర ప్రాంతం ప్రయాణించినందున వడదెబ్బ తగిలి ఉండవచ్చని, తాము విశ్రాంతి తీసుకోవాలని కోరినా వినలేదని చెప్పారు. నీరసంగా ఉన్న పాస్టర్ ప్రవీణ్ ను ఎస్ఐ సుబ్బారావు గమనించి రామవరప్పాడు రింగ్ రోడ్డు సమీపంలోని పార్కులో విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. మూడు గంటల విశ్రాంతి తీసుకున్న తర్వాత టీ కూడా ప్రవీణ్ తాగారని చెబుతున్నారు. అక్కడే ఉన్న టీ కొట్టు యజమాని బుల్లెట్ బండికి హెడ్ లైట్ ఊడపోవడంతో దానిని తాడుతో కట్టేందుకు ప్రయత్నించారు. అయితే తాడుతో కడితే నిలబడదని భావించి ఇనుప చువ్వను తెచ్చేందుకు టీ కొట్టు యజమాని వెళ్లారు. ఎస్.ఐ సుబ్బారావు కూడా రాత్రికి ఇక్కడ లాడ్జిలో విశ్రాంతి తీసుకుని రేపు ఉదయం బైక్ పై వెళ్లవచ్చని పాస్టర్ ప్రవీణ్ ను కోరారు. హెడ్ లైట్ లేకుండా జాతీయ రహదారిపై రాజమండ్రి వరకూ ప్రయాణించడం కష్టమని కూడా సుబ్బారావు ప్రవీణ్ కు సూచించారు. అన్నింటికీ కూల్ గా నే సమాధానమిచ్చిన పాస్టర్ ప్రవీణ్ తలాడించడంతో ఎస్ ఐ సుబ్బారావు తాత్కాలికంగా రిపేర్ చేయించుకుని వెళ్లాలని కూడా సూచించారని చెబుతున్నారు... కానీ టీ కొట్టు యజమాని, ఎస్ఐ సుబ్బారావులు పక్కకు వెళ్లడంతో పాస్టర్ ప్రవీణ్ వినకుండా రాజమండ్రికి వేగంగా బయలుదేరి వెళ్లారు. తనకు రాజమండ్రిలో అత్యవసర పని ఉండటంతోనే పాస్టర్ ప్రవీణ్ వెళ్లాలని



నిర్ణయించుకున్నారు. అదే ఆయన పాలిట మృత్యువుగా మారింది. ఒకవైపు నీరసం, మరొకవైపు వడదెబ్బ వెరసి కలసి పాస్టర్ ప్రవీణ్ ప్రమాదానికి గురయ్యారని పోలీసులు ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలిసింది. మరొక వైపు పాస్టర్ ప్రవీణ్ ది హత్యగా ఆరోపిస్తున్న వారు తమ వద్ద ఆధారాలుంటే సమర్పించాలని,వాటి ప్రకారం చర్యలు తీసుకుంటామని

తూర్పుగోదావరి జిల్లా ఎస్పీతెలిపారు. దాదాపు రెండు వందల సీసీ కెమెరాలను పరిశీలించడం, ప్రత్యక్ష సాక్షులను విచారించిన తర్వాత అలసటతో బయలుదేరిన ప్రవీణ్ మృతి చెంది ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.

# క్లైమాక్స్‌కు విస్తరణ ఎపిసోడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 2, పెన్ పవర్:** తెలంగాణ క్యాబినెట్ విస్తరణ ఎపిసోడ్ ఎట్టకేలకు క్లైమాక్స్‌కు చేరుకుంది. ఏప్రిల్ 3న క్యాబినెట్ విస్తరణ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి గట్టి పట్టుదలతో కనిపిస్తున్నారు. అయితే క్యాబినెట్ విస్తరణ వేళ మంత్రుల పోర్టుఫోలియోల్లో కూడా మార్పులు తప్పవంటూ ఒక చర్చ పొలిటికల్ సర్కిళ్ల చక్కర్లుకొడుతోంది. కొందరు మంత్రులు సైతం తమ శాఖలను మార్చాలంటూ రిక్వెస్ట్ చేస్తున్నారట. మరోవైపు మంత్రుల పనితీరు ఆధారంగా మార్పులు తథ్యమని బలమైన టాక్ గాంధీభవన్‌లో వినిపిస్తోంది. ఐతే ఎవరెవరి శాఖలు మారుతాయనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది.తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. సామాజిక సమీకరణలంటూ నేతలు ట్విస్ట్ ఇస్తే.. పోర్టుఫోలియోలో ఛేంజేస్ అంటూ హైకమాండ్ రివర్స్ షాక్ ఇస్తోంది. మంత్రివర్గ విస్తరణతో పాటు పనితీరు ఆధారంగా మంత్రుల పోర్ట్ ఫోలియోలు కూడా మారుస్తామంటూ అధిష్టానం లీకులు ఇస్తోందనేది గాంధీభవన్‌లో వినిపిస్తోన్న గాసిప్.చాలాకాలంగా పెండింగ్ పడుతూ వస్తున్న మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ ఎట్టకేలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేసింది. సామాజిక సమీకరణాల ఆధారంగా ఎవరెవరికి ఛాన్స్ ఇవ్వాలనే దానిపై కన్‌క్లూజన్‌కు వచ్చేసింది. ఏప్రిల్ 3న క్యాబినెట్ విస్తరణ ఉంటుందని ఇప్పటికే రాజ్‌భవన్‌కు ప్రభుత్వవర్గాలు సమాచారమిచ్చాయట. ఇదిలా ఉంటే మంత్రివర్గ విస్తరణతో పాటు పనితీరు ఆధారంగా మంత్రుల పోర్ట్‌ఫోలియోలు కూడా మారుస్తారనే ప్రచారం మొదలైంది.. ప్రస్తుతం ఉన్న శాఖలతో పాటు సీఎం దగ్గరున్న శాఖలను కేటాయించే విషయంపై కూడా అధిష్టానం దగ్గర చర్చ జరిగిందట.మంత్రివర్గ విస్తరణలో భాగంగా ఖాళీగా ఉన్న ఆరు బెర్తుల్లో నాలుగింటిని భర్తీ చేయాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. కొత్తగా నలుగురు మంత్రులు వచ్చి చేరాక .. శాఖల కేటాయింపు చేయాల్సి ఉంటుంది. అయితే పాత మంత్రులు కొందరు తమ శాఖలను మార్చాలని కోరుతుండగా.. మరోవైపు సీఎం సైతం పనితీరు ఆధారంగా శాఖల మార్పులు చేర్పులు చేయాలని చూస్తున్నారట. ఈ విషయాన్ని ఇప్పటికే పార్టీ అధిష్టానానికి చెప్పి గ్రీన్ సిగ్నల్ తీసుకున్నారట ముఖ్యమంత్రి. ఇదే విషయంపై సహచర మంత్రులతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో భేటీ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఇండికేషన్ కూడా ఇచ్చారట.శాఖల



విషయంలో కొందరు మంత్రులు కాస్త అసంతృప్తిగా ఉన్నారని గాంధీభవన్‌లో వినిపిస్తున్న టాక్. ముఖ్యంగా ఆర్థికశాఖను నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తన శాఖను మార్చాలని కోరుతున్నారట. ఈ మధ్య కాలంలో ఫైనాన్స్ బిల్లులకు సంబంధించి పొలిటికల్ సర్కిళ్లలో రకరకాల చర్చలకు దారి తీస్తోంది. ఏకంగా అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. కమిషన్ల ప్రభుత్వమని.. బిల్లులు క్లియర్ చేయడానికి ఆర్థికశాఖ 20శాతం కమిషన్ తీసుకుంటుందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇలాంటి ఆరోపణలు ఎక్కువ అవుతుండటంతో.. ఆర్థికశాఖ నుంచి దూరంగా ఉండాలని భావిస్తున్నారట భట్టి. అందుకే ఈ శాఖ మరెవరికైనా ఇవ్వాలని కోరుతున్నారట.ఇక ఇరిగేషన్‌శాఖ మంత్రిగా ఉన్న ఉత్తమ్‌కుమార్ రెడ్డి కూడా తన శాఖ మార్చాలని హైకమాండ్‌ను రిక్వెస్ట్ చేస్తున్నారట. అలాగే వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్న దామోదర రాజనర్సింహ సైతం తనకు శాఖ మార్చి విద్యాశాఖను ఇవ్వాలని కోరుతున్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. మరోవైపు పొంగులేటి దగ్గర ఉన్న శాఖల్లో కూడా మార్పులు చేర్పులు ఉంటాయనే ప్రచారం జరుగుతోంది.ఇక ఇద్దరు మహిళా మంత్రులు సైతం తమ శాఖల్ని మార్పులు చేయాలని కోరుతున్నారట. మంత్రి సీతక్క తనకు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ కావాలని కోరుతున్నారు. ఒక ఎస్టీ మహిళగా తమ వర్గానికి చెందిన శాఖను ఇవ్వాలని డిమాండ్ వినిపిస్తున్నారు. మరో మహిళా మంత్రి కొండా సురేఖ సైతం తన దగ్గర ఉన్న దేవదాయ,

అటవీశాఖ కాకుండా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కావాలని కోరుతున్నారట.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కొండా సురేఖకు ఈ శాఖ చేసిన అనుభవం ఉంది. అందుకే ఈ శాఖ కోసం ట్రై చేస్తున్నట్లు తెలుస్తోంది.ఇక అమాత్య బెర్తులు కన్ఫామ్ అని కాన్ఫిడెంట్‌గా ఉన్న వారు సైతం శాఖల విషయంలో ముఖ్యమంత్రికి తమ ఆలోచనలను చెప్పారట. ఇప్పటికే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనకు హోంశాఖ కావాలని బాహాటంగానే చెబుతున్నారు. మరోవైపు శాఖల పనితీరు.. కొందరు మంత్రులపై వస్తున్న అవినీతి ఆరోపణల నేపథ్యంలో.. శాఖల మార్పులు చేర్పులు చేయాలని సీఎం రేవంత్ కూడా గట్టి పట్టుదలతో ఉన్నారట. ఈ పరిస్థితుల నేపథ్యంలో పాత, కొత్త వారికి శాఖల కేటాయింపుల సందర్భంగా మార్పులు, చేర్పులు ఖాయమనే చర్చ జరుగుతోంది.తెలంగాణ క్యాబినెట్ విస్తరణ అంశం తుదిదశకు వచ్చినప్పటికీ ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. క్లైమాక్స్‌లో ఛాన్స్ కొట్టేసేందుకు కొందరు ట్రై చేస్తుంటే.. మంత్రిగా బెర్త్ కన్ఫామ్ అయినవారు శాఖలపై దృష్టి పెట్టారు. మరోవైపు సీనియర్ మంత్రులు కూడా తమ శాఖలు మార్చాలని కోరుతున్నారు. ఎవరి ప్రయత్నాలు ఎలా ఉన్నా కాంగ్రెస్ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటుందనేది వేచి చూడాలి.

# అప్పలరాజును వెంటాడుతున్న కేసులు



**శ్రీకాకుళం, ఏప్రిల్ 2, పెన్ పవర్:**
శ్రీకాకుళం జిల్లాలో రాజకీయం అంతా ఇప్పుడు సీదిరి అప్పలరాజు చుట్టూనే నడుస్తోంది. ఒకప్పుడు మంత్రిగా ఉన్న ఆయన ఇప్పుడు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తోంది. మాజీ మంత్రి, పలాస నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ సీదిరి అప్పలరాజును పోలీస్ కేసులు వెంటాడుతున్నాయి. తాజాగా ఆయనపై కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. ఢిల్లీరావు అనే వ్యక్తి అనుమానాస్పద మృతి కేసు దర్యాప్తులో జాప్యం జరుగుతుందంటూ శుక్రవారం పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేసినందుకుగాను కేసు నమోదు చేశారు పోలీసులు. విధులకు ఆటంకం కలిగించారంటూ అప్పలరాజుతో పాటు మరో 16 మందిపై కేసు నమోదు చేశారు.రాష్ట్రంలో ఎప్పుడూ పొలిటికల్ హీట్ తో రగిలిపోయే నియోజకవర్గాలలో పలాస నియోజకవర్గం ఒకటి. ఇక్కడ ఏ పార్టీ అధికారంలో ఉన్న నిత్యం ఏదో ఒక అంశంపై రచ్చ జరుగుతూ వార్తలలో ఉంటుంది ఈ నియోజకవర్గం. రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలు పక్కన పెడితే ఇక్కడి నేతలను పోలీసు కేసులు వెంటాడుతూ ఉంటాయి. ప్రతిపక్ష వైసీపీకి చెందిన మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుపై కూటమి ప్రభుత్వం వచ్చాక మూడు కేసులు నమోదయ్యాయి. వీటికి తోడు ఇప్పుడు తాజాగా మరో కేసు నమోదు కావడంతో కేసుల సంఖ్య నాలుగుకి చేరింది. తాజాగా పోలీసుల విధులకు ఆటంకం కల్పించారంటూ శ్రీకాకుళం జిల్లా కాశిబుగ్గ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.పలాస మండలం నీలావతికి చెందిన ఢిల్లిరావు అనే పౌర హక్కుల సంఘం నేత అనుమానాస్పద మృతి కేసు విషయమై శుక్రవారం(మార్చి 28) మృతిని భార్య కమల, గ్రామ పెద్దలతో కలిసి మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేశారు. ఢిల్లీ రావు మృతికి కారణం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. 3 నెలలు గడిచినా ఇప్పటికీ పోలీసులు మృతికి కారణం ఏంటనేది చెప్పలేకపోతున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో పోలీసులకు, మాజీ మంత్రికి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దర్యాప్తు వేగవంతం చేసి నెల రోజుల్లో ఢిల్లి రావు మృతికి కారణం ఏంటనేది స్పష్టం చేస్తామని చివరకు పలాస ఆూఖ వెంకట అప్పారావు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు అప్పలరాజు.అయితే అదే రోజు అదే పోలీస్ స్టేషన్ లో ఎస్పీ మహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో గ్రీవెన్స్ జరగాల్సి ఉంది. కాసేపటిలో కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ కి ఒాఖ చేరుకుంటారనగా మాజీ మంత్రి అప్పలరాజు నిరసనకు దిగారు. దీంతో గుంపుగా ధర్నా చేపట్టి పోలీసుల విధులకు ఆటంకం కలిగించారంటూ అప్పలరాజుతో సహా మరో 16 మంది పైన పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటికే సీదిరి అప్పలరాజుపై కూటమి ప్రభుత్వం వచ్చాక వివిధ అభియోగాలపై జిల్లాలో మూడు కేసులు నమోదు కాగా తాజాగా ఇపుడు ఆయనపై మరో కేసు నమోదయింది.తనపై పోలీసులు తాజాగా మరో కేసు నమోదు చేయటంపై మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఘాటుగానే స్పందించారు. మేము ధర్నా చేసామని మాపై ఈఎఖీ నమోదు చేస్తే.. ఢిల్లీ రావు మృతి చెంది మూడు నెలలైన కనీస వివరాలు వెల్లడించకుండా విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులను ఏం చెయ్యాలని ప్రశ్నించారు. ఇది మీ రోజు.. తైతక్కలు ఆడండి మేం భరిస్తాం. కానీ మా రోజు వచ్చినపుడు మాత్రం ఇంతకన్నా గట్టిగా మీ చేత తైతక్కలాడిస్తాం అని మంత్రి పోలీసులను హెచ్చరించారు. ఈ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో తనపై నాలుగు కేసులు పెట్టారని, రానున్న నాలుగేళ్లలో ఇంకా తనపై ఎన్ని ఈఎఖీ లు వేయాల్సి వస్తాదో ఆని అన్నారు.తెప్పల ఢిల్లీరావు అనే ఉద్ధానం వాసి మృతి కేసులో నిజనిజాలు వెల్లడించండని అనేకసార్లు డిఎస్పీకి వినతిపత్రాలు ఇచ్చామన్నారు. పోలీసులు రెండు రోజుల్లో, వారం రోజుల్లో చెబుతామని చెప్పి ఎంతకీ తేల్చకపోతే తాము వెళ్లి స్టేషన్ ముందు ధర్నా చేశామని చెప్పారు. ప్రశ్నించే వారిపై ఈఎఖీ లు వేస్తామంటే అదేం పరిపాలన అని మండిపడ్డారు. ప్రభుత్వ పెద్దలు, ప్రజా ప్రతినిధులు ఖచ్చితంగా గట్టిగా సమాధానం చెప్పే రోజు వస్తాదని అన్నారు. మరోవైపు, మాజీ మంత్రి అప్పలరాజు తోపాటు మరో 16 మందిపైన పోలీసులు కేసు నమోదు చేయటంపై మృతుడు ఢిల్లిరావు భార్య తెప్పల కమల సైతం స్పందించారు. 50 ఏళ్లకే నా భర్తను దారుణంగా చంపేశారని, దానిపై పోలీసుల నుండి సరైన రెస్పాన్స్ లేకపోతే ఎస్పీకి వినతి పత్రం ఇచ్చేందుకు గ్రామ పెద్దలు, మిగతా సర్పంచులతో కలిసి వెళ్ళానని కమల చెప్పారు. తనకు న్యాయం చేయండి అని ఎస్పీ కలిసి అడగడానికే తాము వెళ్ళామని చెప్పారు. తన భర్త చనిపోయాక 3నెలలుగా తాను, తన కొడుకు దిక్కులేని వారీగా ఉంటున్నామనిఆమె అవేదన వ్యక్తం చేశారు. ఇలా మాపై కేసులు పెట్టీ ఈరోజో రేపో మమ్మల్ని కూడా చంపేసేటట్టు ఉన్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు.ఇదిలావుంటే, మరో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి పోలీసులు నోటీసులు పంపారు. క్వార్జ్ అక్రమంగా తరలించారా? లేదా? సోమిరెడ్డి ఆరోపణల్లో నిజమెంత? స్టేషన్‌కు వచ్చి సమాధానం ఇవ్వండి అంటూ మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి నోటీసులు ఇచ్చారు పోలీసులు. నెల్లూరు జిల్లా తాటిపర్తిలో రుస్తుం మైన్స్ కేసులో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి నోటీసు ఇచ్చిన పోలీసులు.. విచారణకు రావాలంటూ సూచించారు. నోటీసులు ఇచ్చేందుకు పోలీసులు కాకాని ఇంటికి వెళ్లిన సమయంలో ఆయన అందుబాటులో లేకపోవడంతో ఇంటి గేటుకు నోటీసులు అంటించారు.రుస్తుం మైన్స్ కేసులో ఇప్పటికే ఏడుగురిపై ఈఎఖీ నమోదు చేసిన పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో కాకాని పేరును ం4గా చేర్చారు. పోదలకూరు మండలం తాటిపర్తి రుస్తుం మైన్స్‌లో అక్రమంగా వైట్ క్వార్జ్ తరలించారంటూ 2024లో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఫిర్యాదు చేయడంతో పాటు క్వారీ వద్ద నిరసన చేపట్టారు. ఆ కేసుకు సంబంధించి ప్రస్తుతం విచారణ చేస్తున్న పోలీసులు.. కాకాని గోవర్ధన్ రెడ్డిని విచారణకు పిలిచారు. ఈ కేసులో కాకాని ఇప్పటికే ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. తనపై తప్పుడు కేసు పెట్టారని ఇప్పటికే ఆరోపించిన కాకాని ఎలాంటి విచారణకైనా సిద్ధమని ప్రకటించారు. నోటీసులు ఇచ్చేందుకు వెళ్లిన సమయంలో కాకాని అందుబాటులో లేరు. మరి పోలీసుల నోటీసులపై ఏ విధంగా స్పందిస్తారు? విచారణకు హాజరు అవుతారా లేదా ఉన్న ఉత్కంఠ నెలకొంది.

# జనసేనలో పెరుగుతున్న ఆశవాహులు



**విశాఖపట్టణం, ఏప్రిల్ 2, పెన్ పవర్:**
జనసేన కూటమిలో మిత్రపక్షంగా ఉండి అధికారంలోకి వచ్చింది. పవన్ కల్యాణ్ తో పాటు ముగ్గురు మంత్రులు అయ్యారు. ఇద్దరికి ఎమ్మెల్సీ పదవి దక్కింది. అయితే మరో ఇద్దరు కీలక నేతలు వెయిటింగ్ లో ఉన్నారు. జనసేన పార్టీ లో కీలకంగా ఉన్న బొలిశెట్టి సత్యనారాయణతో పాటు శివశంకర్ లు పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. గత ఎన్నికలలోనూ వారికి ఎక్కాడ ఎమ్మెల్యే సీట్లు దక్కలేదు. అయితే అధికారంలోకి రావడంతో తమకు కీలకమైన నామినేటెడ్ పదవులు కానీ, ఎమ్మెల్సీ పదవులు కానీ వస్తాయని ఆశించారు. కానీ ఇద్దరు నేతలకు మాత్రం పది నెలల నుంచి పవన్ కల్యాణ్ నిర్ణయాలు నిరాశపరుస్తున్నాయనే చెప్పాలి. ఎందుకంటే వారిద్దరూ ఉత్తరాంధ్రలో పార్టీకి అండగా నిలిచిన వారిలో ముఖ్యులు కానీ ఇప్పటి వరకూ వారికి ఏ పదవి దక్కలేదు. అనేక నెలలుగా ఎదురు చూస్తున్న వారికి ప్రతి సారీ నిరాశ ఎదురవుతుంది. అసలు పవన్ కల్యాణ్ దృష్టిలో వీరున్నారా? లేదా? అన్నది కూడా అనుమానంగానే ఉంది. ఎందుకంటే సామాజికవర్గం తేడా కొడుతుందని చెబుతున్నారు. ఇప్పటికే అన్ని పదవులు ఒకే సామాజికవర్గానికి చెందిన వారికి ఇవ్వడంపై కూడా ఇతర సామాజికవర్గాల వారు కొంత ఇబ్బంది పడే అవకాశముందన్న అంచనాలు వీరి పదవుల ఆశలపై నీళ్లు కుమ్మరిస్తున్నాయి. పవన్ కల్యాణ్ తమకు ప్రాధాన్యత ఇవ్వాలని భావించినా సామాజికవర్గం అడ్డుగా వస్తుందేమోనన్న ఆందోళన వారిలో నెలకొంది. త్వరలో ఏ పోస్టు ఖాళీ అయినా వీరికి అవకాశం వస్తుందా? రాదా? అన్నది అనుమానంగానే ఉంది.శివశంకర్ ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ 2018లో స్వచ్ఛంద పదవి విరమణ చేసి జనసేన పార్టీలో చేరారు. విజయనగరం జిల్లాకు చెందిన ఆయన తొలుత హైడ్రో జియాలజిస్ట్ గా పని చేశారు. 1995లో గ్రూప్ 1కు ఎంపికై వాణిజ్య పన్నుల శాఖలో పలు ముఖ్య బాధ్యతలను నిర్వర్తించారు. అంబేడ్కర్, పూలే సిద్ధాంతాలతో ప్రభావితమైన శివశంకర్ శ్రీకాకుళంలో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నారు. పవన్ కల్యాణ్ ఆలోచన విధానాలకు, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై 2018లో ఉద్యోగానికి రాజీనామా చేసి జనసేనలో చేరారు. అప్పటి నుంచి పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాలుపంచుకొంటూ, పార్టీ అప్పగించిన బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం పార్టీ ప్రధాన అధికార ప్రతినిధిగా ఉన్నారు. కానీ శివశంకర్ కు ఇంత వరకూ పార్టీ పదవి తప్ప ఎలాంటి పదవి దక్కలేదు.మరో కీలక నేత బొలిశెట్టి సత్యనారాయణ. ఈయన విశాఖపట్నానికి చెందిన నేత. ఆయన ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంనుండి 16వ లోక్‌సభకు పోటీ చేయలేకపోయారు. ఆయన 2014 భారత సార్వత్రిక ఎన్నికల్లో భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థిగా ఓడిపోయారు. ఆయన వృత్తి రీత్యా వ్యాపారవేత్త. తర్వాత జనసేనలో చేరి కీలకంగా మారారు. పవన్ కల్యాణ్ సిద్ధాంతాలు నచ్చి ఆయనపార్టీలో చేరి ఉత్తరాంధ్రలో పార్టీ బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేశారు. పార్టీ కష్ట సమయంలో ఉన్నప్పుడు జనసేన గొంతుగా మారారు. పవన్ కల్యాణ్ తీసుకునే ప్రతి నిర్ణయాన్ని ఆయన సమర్థించుకుంటూ వస్తున్నారు. కానీ గత పది నెలల నుంచి ఆయన పెద్దగా యాక్టివ్ లేకపోవడం గమనార్హం. ఎందుకంటే.. పదవి వస్తుందని ఆశపెట్టుకున్న బొలిశెట్టి సత్యనారాయణ గత ఎన్నికల్లో టిక్కెట్ దక్కకపోవడంతో పాటు నామినేటెడో పదవి కూడా రాకపోవడంతో ఒకింత అసంతృప్తితో ఉన్నట్లు తెలిసింది. అయినా ఆయన తాను జనసేనలోనే కొనసాగుతానని, పవన్ కల్యాణ్ వెంటే నడుస్తునానని చెబుతున్నారు.

# ఎన్నాళ్లీ ఎదురు చూపులు

**నెల్లూరు, ఏప్రిల్ 2, పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చి పది నెలలు దాటి పోతుంది. త్వరలో ఏడాది పాలన పూర్తి కావస్తుంది. అయినా ఇప్పటి వరకూ నామినేటెడ్ పోస్టుల భర్తీ కొంత వరకే జరిగింది. రెండు విడతలుగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసినా కూటమిలోని జనసేన, బీజేపీతో పాటు తమ పార్టీ నేతలకు పంచాల్సి రావడంతో అందరికీ అవకాశం ఇవ్వలేకపోయారు. ఇప్పుడు మూడో దఫా జాబితాను విడుదల చేస్తామని సిద్ధంగా ఉండాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఉగాది నాటికి మూడో విడత నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తారని అందరూ భావించారు. కానీ ఉగాది వెళ్లి పోయినా నామినేషన్ పోస్టుల ఊసే లేకపోవడంతో తెలుగు తమ్ముళ్లలో నిరాశ కనపడుతుంది.వచ్చే మహానాడుకు నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు ఉన్నారు. మహానాడుకు ఇంకా రెండు నెలలకు పైగానే సమయం ఉంది. గత ఏడాది సెప్టంబరులో తొలి జాబితాను చంద్రబాబు విడుదల చేశారు. మొత్తం ఇరవై కార్పొరేషన్లను నాడు భర్తీ చేశారు. దాదాపు తొంభయి తొమ్మిది మందికి పదవులు లభించాయి. రెండో విడత నామినేటెడ్ పోస్టులను గత ఏడాది నవంబరులో భర్తీ చేశారు. 59 మందికి నామినేటెడ్ పదవులు ఇచ్చారు. గత ఎన్నికల్లో సీట్లను త్యాగం చేసిన వారితో పాటు పార్టీ కోసం శ్రమించిన వారికి పదవులను ఇస్తామని చంద్రబాబు పదే పదే చెబుతున్నారు. ఇందుకోసం ఎమ్మెల్యేల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటానని, వారి నుంచి పూర్తి స్థాయిలో పేర్లు అందలేదని కూడా చంద్రబాబు చెప్పారు.తాజాగా మూడో విడతగా ఏఎంసీ ఛైర్మన్ లతో పాటు మార్కెట్ కమిటీలతో పాటు దేవాదాయాలకు చెందిన కమిటీలను కూడా భర్తీ చేస్తామని చంద్రబాబు చెప్పారు. దీనిపై తమ్ముళ్లు ఆశలు పెట్టుకున్నారు. ఏడాది చూస్తుండగానే గడచిపోయిందని, ఇప్పటి వరకూ తమకు గుర్తింపు లభించలేదని వారు అంటున్నారు. కొన్ని రోజులుగా చంద్రబాబు నియోజకవర్గాల నుంచి నివేదికలను తెప్పించుకుని ఆయన కసరత్తు చేస్తున్నారు. మూడో విడత కూడా పూర్తిగా భర్తీ చేసే అవకాశం కనిపించడం లేదు. కొన్ని ఖాళీలుగా ఉంచి అసంతృప్త నేతలకు ఇవ్వాలని చంద్రబాబు భావిస్తున్నారు. నామినేటెడ్ పోస్టులకు అరవై వేల పైచిలుకు దరఖాస్తులు రావడంతో వాటిని వడపోత పట్టేందుకు చంద్రబాబు శ్రమిస్తున్నారు.చిన్నదైనా, పెద్దదైనా నామినేటెడ్ పోస్టులకు ఎంపిక చేస్తే దాని బాధ్యతలను చేపట్టాలని చంద్రబాబు ముందుగానే నేతలకు సంకేతాలు పంపారు. టిక్కెట్లు కోల్పోయిన వారితో పాటు పార్టీకి కష్టకాలంలో పనిచేసిన వారికి మాత్రమే నామినేటెడ్ పోస్టులను గుర్తించి భర్తీ చేయాలన్న నిర్ణయంతో పార్టీ అధినేత చంద్రబాబు ఉన్నారు. అయితే ఇందులో కూడా బీజేపీ, జనసేనలకు కొన్ని కేటాయింపులు జరపాల్సి రావడంతో పాటు సామాజికవర్గాల వారీగా నియామకాలు చేపట్ట వలసి ఉండటంతో కసరత్తు సుదీర్ఘంగా సాగుతుంది.

# అమరావతి, విశాఖలపై ఫోకస్



**విజయవాడ, ఏప్రిల్ 2, పెన్ పవర్:** కూటమి సర్కార్ అమరావతితో పాటు విశాఖ అభివృద్ధిపై కూడా ఫోకస్ పెట్టిందా.. విశాఖను ఆర్థిక రాజధానిగా మలిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుందా.. అమరావతి, విశాఖను కూటమి సర్కార్ రెండు కళ్లుగా భావిస్తుందా. ఈ రెండు నగరాల అభివృద్ధిని బ్యాలెన్సింగ్ చేసేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందా.. అమరావతి, వైజాగ్ డెవలెప్‌మెంట్ కోసం ప్రభుత్వం ఏం చేయబోతోంది. ఏపీకి అద్భుతమైన రాజధానిని నిర్మించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల మంత్రం జపించినా కూటమికే జై కట్టారు ప్రజలు. వైసీపీ గెలిస్తే.. విశాఖ రాజధాని అవుతుందని తెలిసినా.. ఆ ప్రాంత ప్రజలు కూటమికే పట్టం కట్టారు. ఐతే విశాఖ ప్రజలు ఎక్కడ నిరుత్సాహ పడిపోకుండా కూటమి సర్కార్ పక్కా ప్రణాళికతో అడుగులు వేస్తుందట.కూటమి సర్కార్ పవర్‌లోకి వచ్చిన డే వన్ నుంచి అమరావతి నిర్మాణపనుల విషయంలో యాక్షన్ ప్లాన్‌ని రెడీ చేసుకొని ముందుకు వెళ్తోంది. అదే సమయంలో రాయలసీమ ఉత్తరాంధ్రాకు కూడా సమన్యాయం చేసేలా ప్రణాళికలను రూపొందించిందట కూటమి సర్కార్. అమరావతితో పాటు విశాఖకు ఎనలేని ప్రాధాన్యత ఇస్తోంది. విశాఖను ఐటీ హబ్‌గానూ పారిశ్రామిక కేంద్రంగానూ తీర్చిదిద్దడానికి ఉన్న అన్ని అవకాశాల్ని వాడుకుంటోంది. అలా విశాఖపట్నం వాసుల కలలను నెరవేర్చే పనిలో సక్సెస్ అవుతోందని లోకల్ టాక్.విశాఖ పర్యటనకు వచ్చిన మంత్రి నారా లోకేశ్.. ఈ ప్రాంతాన్ని ఐటీ హబ్‌గా మార్చుతామని ప్రకటించారు. విశాఖలో రానున్న ఐదేళ్లలో ఏకంగా 5 లక్షల ఐటీ ఉద్యోగాలు వచ్చేలా చూస్తున్నామని అన్నారు. అంతర్జాతీయ నగరంగా, ఆర్థిక రాజధానిగా విశాఖను తీర్చిదిద్దుతామన్నారు. విశాఖ ఏపీకే గొప్ప నగరంగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారువిశాఖ గురించి గొప్పగా చెప్పడమే కాకుండా విశాఖకు కూటమి ప్రభుత్వం ఏమి చేసింది ఏమి చేయబోతోంది క్లారిటీ ఇచ్చేశారు లోకేశ్. ఇలా విశాఖ రాజసం కానీ రాజధాని హోదా కానీ ఎక్కడా తగ్గకుండా ప్రభుత్వం ముందుకు వెళ్లేలా కనిపిస్తోందని లోకల్ పీపుల్స్ చర్చించుకుంటున్నారట.మంత్రి లోకేశ్ మొత్తం విశాఖ అభివృద్ధిపై ఫోకస్ పెడితే.. సీఎం చంద్రబాబు అమరావతి గురించి ఎక్కువగా చెబుతుంటారు. ఏ సభకు వెళ్లినా. ఏ కార్యక్రమానికి వెళ్లినా? అమరావతి అద్భుతంగా తీర్చుదిద్దుతామని చంద్రబాబు ప్రస్తావిస్తారు.ఇలా రెండు నగరాలను డెవలప్‌చేసేలా కూటమి సర్కార్ దూసుకెళ్తోందని అన్నివర్గాలు చర్చించుకుంటున్నాయి. ఈ విషయంలో విశాఖ జనాలు కూడా ఫుల్ ఖుషీ అవుతున్నారట. ఏది ఏమైనా అమరావతి, విశాఖ రెండింటినీ కరెక్ట్‌గా బాలెన్స్ చేసుకుంటూ వెళ్తున్నారని బలమైన టాక్ జనాల్లోకి వెళ్లిపోయిందట.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై రోజుకో ట్విస్ట్

**విశాఖపట్టణం, ఏప్రిల్ 2, పెన్ పవర్:** వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణపై రోజుకో ట్విస్ట్ వెలువడుతూనే ఉంది. ఇటీవలే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై తమ స్టాండ్ ఏమీ మారలేదు అంటూ కేంద్రం స్పష్టం చేసిన విషయం తెలిసిందే. దీనిపై అక్కడి కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. అయితే లేటెస్ట్ గా విశాఖ ఉక్కు పరిశ్రమను బలోపేతం చేసే అంశంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కేంద్ర బృందం భేటీ అయింది. వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కార్యాచరణ రూపొందిస్తున్నాయని ఏపీ ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు భారత ప్రభుత్వ ఉక్కు మంత్రిత్వ శాఖ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ముఖ్యమంత్రి నివాసంలో చర్చలు జరిపింది. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతానికి ప్యాకేజీని మంజూరు చేసిన తర్వాత తదనంతర పరిణామాలపైనా, తీసుకోవాల్సిన చర్యలపైనా ప్రధానంగా చర్చ జరిగింది. సమావేశంలో పాల్గొన్న కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ... రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం(ఎస్పీఎఫ్)తో ప్లాంట్‌కు భద్రత కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చినందుకు ఆయన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

మరోవైపు స్టీల్ ప్లాంట్ పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించడం, ప్రస్తుతం పనిచేస్తున్న 2 బ్లాస్ట్ ఫర్నేసులతో పాటు, 3వ ఫర్నేస్‌ను కూడా తిరిగి ప్రారంభించడం వంటి అంశాలను ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి చర్చించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ తో తమ రాష్ట్రానికి భావోద్వేగ అనుబంధం ఉందని, దీనిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. స్టీల్ ప్లాంట్ బలోపేతం చేసేందుకు తమ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని, ఆర్థిక సాయం ప్రకటించినందుకు ప్రధాని నరేంద్రమోదీకి, కేంద్రానికి ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు.వైజాగ్ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ సమన్వయంతో కలిసి పనిచేయాలని, ఉక్కు కర్మాగారానికి తిరిగి పూర్వ వైభవం తీసుకురావాలని చెప్పారు. ఇందుకు అవసరమైన సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తూనే ఉంటుందని హామీ ఇచ్చారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ నిర్వహణ వ్యయం తగ్గించుకోవడంతో సమర్థత, సామర్థ్యం పెంచుకోకపోతే ఆశించిన ఫలితాలు రావని అధికారులతో ముఖ్యమంత్రి అన్నారని ఆయన కార్యాలయం తెలిపింది. ఈ సమావేశంలో ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్, జాయింట్ సెక్రటరీ అభిజిత్ నరేంద్ర, ఎన్ఎండీ సీఎండీ అమితవ ముఖర్జీ, ఆర్ఐఎన్ఎల్ ఇన్చార్జ్ సీఎండీ అజిత్ కుమార్ సక్సేనా, మెకాన్ సీఎండీ ఎస్కే వర్మ, ఎంఎస్‌టీసీ లిమిటెడ్ సీఎండీ మనోబేంద్ర ఘోషల్ పాల్గొన్నారు.

**కావలసింది కాప్టివ్ మైన్ : కార్మిక సంఘాలు**

వైజాగ్ స్టీల్ ప్లాంట్ను బలోపేతం చేయడం పై ప్రభుత్వాలు ముందుకు రావడం సంతోషమే అయినా వైజాగ్ స్టీల్ ప్లాంట్ బతకాలంటే దానికంటూ ప్రత్యేకమైన గనుల కేటాయింపు జరగాల్సిందేనని వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఉద్యోగ కార్మిక సంఘాలు అంటున్నాయి. ప్యాకేజీలతో తాత్కాలికంగా అప్పులు తీరినా శాశ్వతం గా స్టీల్ ప్లాంట్ లాభాల్లోకి రావాలంటే ముడి ఖనిజ కేటాయింపు మాత్రమే మార్గమని వారు చెబుతున్నారు. ప్రభుత్వాలు కూడా అదే మాట చెబుతున్నాయి. ప్రభుత్వ కార్యాచరణ కూడా ఆ దిశగానే ఉండాలని ఆంధ్ర ప్రజల కోరిక.

# ఏటీం కార్డుల తరహాలో రేషన్ కార్డులు

**విజయవాడ, ఏప్రిల్ 2,పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రేషన్ కార్డులు జారీ చేసేందుకు టీడీపీ-జనసేన-బీజేపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. మే నెల నుంచి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఏటీఎం కార్డు సైజులో ఉండే కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను మంజూరు చేస్తామని వెల్లడించారు. ఈ కొత్త స్మార్ట్ రేషన్‌కార్డులో క్యూఆర్ కోడ్, ఇతర సెక్యూరిటీ ఫీచర్లు ఉంటాయని నాదెండ్ల మనోహర్ తేల్చి చెప్పారు. కొత్త రేషన్ కార్డుల జారీ సహా వివిధ అంశాలపై ఏపీ సచివాలయంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియాకు వివరించారు. ఈ స్మార్ట్ కార్డులో కుటుంబ సభ్యులకు సంబంధించిన అన్ని వివరాలు ఉంటాయని.. అది రేషన్ కార్డుగా కాకుండా ఫ్యామిలీ కార్డుగా ఉంటుందని తెలిపారు.ఇక రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులకు సంబంధించి కూడా మంత్రి నాదెండ్ల వివరించారు. రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యులను జోడించడం.. ఉన్నవారి పేర్లను తొలగించడం.. స్ప్లిట్ కార్డులు అప్లై చేసుకునేందుకు ఆప్షన్లు ఇస్తామని మంత్రి తెలిపారు. ఈ-కేవైసీ పూర్తైతే ఎంతమందికి రేషన్ కార్డులు జారీ చేయాలో స్పష్టత వస్తుందని మనోహర్ చెప్పారు. ఈ నెలాఖరులోగా ఈ-కేవైసీ పూర్తి చేస్తామని.. ఆ తర్వాత కొత్త రేషన్ కార్డులపై దృష్టి సారిస్తామని వెల్లడించారు. మరోవైపు.. మంగళవారం నుంచే దీపం-2 రెండో విడత గ్యాస్ సిలిండర్ బుకింగ్ ప్రారంభమైనట్లు మంత్రి వివరించారు.రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రైతులు తమకు నచ్చిన మిల్లుకు తీసుకువెళ్లి తమ ధాన్యాన్ని విక్రయించుకోవచ్చని వెల్లడించారు. అదే సమయంలో వాట్సాప్ ద్వారా కూడా రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకునే అవకాశాన్ని కూటమి ప్రభుత్వం కల్పించినట్లు పేర్కొన్నారు. వాట్సాప్ ద్వారా 16 వేల మంది రైతులు ఇప్పటివరకు ధాన్యాన్ని విక్రయించారని తెలిపారు. రైతులకు గన్నీ బ్యాగుల కొరత లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రైతుకు భరోసా కల్పించేలా ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల అకౌంట్లలో నగదు జమ చేసినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం కన్నా 20 శాతం అధికంగా తాము ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు.రాష్ట్రంలో బియ్యం అక్రమ రవాణాలో 65 వేల మెట్రిక్ టన్నులను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. మిల్లర్ అసోసియేషన్‌తో కూడా సమావేశాలు పెట్టినట్లు చెప్పారు. కాకినాడలో 3 చెక్ పోస్టులు ఏర్పాటు చేసి.. ఎప్పటికప్పుడు చెకింగ్ జరుగుతోందని వెల్లడించారు. స్కూళ్లు, హాస్టళ్లలో సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

# అలా అనకుండా ఉండాల్సింది: పంత్‌ను ఆడేసుకుంటున్న నెటిజన్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 లో లక్నో సూపర్ జయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ ఘోరంగా విఫలమవుతున్నాడు. ఆడిన మూడు మ్యాచ్ ల్లో ఒక్క మ్యాచ్ లోనూ ప్రభావం చూపలేకపోయాడు. తనపై ఎంతో నమ్మకముంచి మెగా ఆక్షన్ లక్నో రూ.27 కోట్ల రూపాయలకు పంత్ ను దక్కించుకుంది. అయితే పంత్ మాత్రం బ్యాటింగ్ తో కెప్టెన్ గాను విఫలమవుతున్నాడు. ఇప్పటివరకు మూడు మ్యాచ్ ల్లో కేవలం 17 పరుగులు మాత్రమే చేశాడు. తొలి మ్యాచ్ లో డకౌట్ కాగా.. ఆ తర్వాత వరుసగా 17, 2 పరుగులు చేశాడు. మంగళవారం (ఏప్రిల్ 1) పంజాబ్ సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో పంత్ కేవలం రెండు పరుగులు మాత్రమే చేసి ఔట్ కావడంతో అతనిపై ట్రోల్స్ వస్తున్నాయి.

**అసలేం జరిగిందంటే..?**


ఆక్షన్ జరిగే సమయంలో నాకు ఒకే ఒక టెన్షన్ ఉందని.. పంజాబ్ కింగ్స్ తనను కొంటుందని భయపడ్డానని పంత్ చెప్పుకొచ్చాడు. అయితే పంత్ ఈ మాటలను సరదాగా అన్నట్టు అర్ధమవుతుంది. నిజానికి మెగా ఆక్షన్ ముందు అందరికంటే ఎక్కువగా పంజాబ్ కింగ్స్ వద్దే ఎక్కువ డబ్బు ఉంది. పంత్ కోసం పంజాబ్ భారీ మొత్తం వెచ్చించడానికి సిద్ధమైంది. అయితే పట్టు వదలకుండా లక్నో ఫ్రాంచైజీ పంత్ ను రూ. 27 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. ఐపీఎల్ చరిత్రలోనే ఒక ప్లేయర్ కు ఇది అత్యధిక శాలరీ కావడం విశేషం.

పంత్ సరదాగా అన్న మాటలను నెటిజన్స్ సీరియస్ గా తీసుకున్నారు. అతని ఓవర్ కాన్ఫిడెంట్ ఎక్కువ అని కామెంట్ చేస్తున్నారు. ఇక కొంతమంది పంజాబ్ జట్టును తక్కువగా అంచనా వేసి ఆ జట్టు చేతిలోనే ఘోరంగా ఓడిపోయారు అని చెప్పుకొచ్చాడు. తొలి రెండు మ్యాచ్ ల్లో విఫలమైన పంత్ మీద పెద్దగా విమర్శలు రాలేదు. కానీ పంజాబ్ మీద అతని పేలవ ప్రదర్శన అతన్ని ట్రోలింగ్ కు గురి చేశాయి. ప్రస్తుతం పంత్ సారధ్యంలోని లక్నో సూపర్ జయింట్స్ జట్టు ఆడిన మూడు మ్యాచ్ ల్లో ఒకటి గెలిచి రెండు ఓడిపోయింది.

ఈ మ్యాచ్ విషయానికి వస్తే.. బ్యాటింగ్‌లో దుమ్మురేపిన పంజాబ్ కింగ్స్.. ఐపీఎల్-18లో రెండో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ఛేజింగ్‌లో ప్రభ్‌సిమ్రన్ సింగ్ (34 బాల్స్‌లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లతో 69), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (30 బాల్స్‌లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 52 నాటౌట్), నేహల్ వాధెర (25 బాల్స్‌లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 43 నాటౌట్) దంచికొట్టడంతో మంగళవారం (April 1) జరిగిన మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్‌పై ఘన విజయం సాధించింది. టాస్ ఓడిన లక్నో 20 ఓవర్లలో 171/7 స్కోరు చేసింది. లక్ష్య ఛేదనలో పంజాబ్ కింగ్స్ 16.2 ఓవర్లలో 177 పరుగులు చేసి గెలిచింది.

# టెస్ట్ కాదు అంతకుమించి: జిడ్డు బ్యాటింగ్‌తో విసిగించిన పాక్ స్టార్ ప్లేయర్స్




**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ ప్రేమికులు అందరూ ప్రస్తుతం ఐపీఎల్ తో బిజీగా ఉంటే.. మరోవైపు పాకిస్థాన్ మాత్రం టెస్ట్ బ్యాటింగ్ తో విసుగు తెప్పించింది. బుధవారం (ఏప్రిల్ 2) న్యూజిలాండ్ తో జరిగిన మ్యాచ్ రెండో వన్డేలో పాక్ టాపార్డర్, మిడిల్ ఆర్డర్ బ్యాటింగ్ చేయడానికి ఇబ్బందిపడ్డారు. 293 పరుగుల లక్ష్యం ఎదురుగా కనిపిస్తున్నా జిడ్డు బ్యాటింగ్ ఆడారు. హామిల్టన్ వేదికగా సెడాన్ పార్క్ లో జరిగిన ఈ మ్యాచ్ లో పాకిస్థాన్ 84 పరుగుల భారీ తేడాతో ఓడిపోయింది. ఈ మ్యాచ్ లో ఛేజింగ్ చేస్తున్నప్పుడు పాక్ స్టార్ బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు. భారీ లక్ష్య ఛేదనలో తొలి 10 ఓవర్లలో కేవలం 28 పరుగులు చేసి 3 వికెట్లు కోల్పోయారు. 15 ఓవర్లు ముగిసేసరికి 49 పరుగులకు సగం జట్టు పెవిలియన్ చేరింది. పవర్ ప్లే లో కివీస్ బౌలర్ల దెబ్బకు పాకిస్థాన్ బ్యాటర్ల దగ్గర సమాధానం లేకుండా పోయింది. ముఖ్యంగా పాక్ కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్ టెస్ట్ బ్యాటింగ్ ను గుర్తు చేశాడు. 27 బంతుల్లో కేవలం 5 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. ఇక ఓపెనర్ అబ్దుల్ షఫీక్ 11 బంతుల్లో ఒక పరుగు మాత్రమే చేయగా.. మరో ఓపెనర్ ఇమాముల్ హక్ 12 బంతుల్లో 3 పరుగులు చేసి పెవిలియన్ కు చేరాడు. తొలి మ్యాచ్ లో హాఫ్ సెంచరీ చేసి టచ్ లోకి వచ్చిన బాబర్ అజామ్ ఒక పరుగుకే ఔటయ్యి తీవ్రంగా నిరాశపరిచాడు. సల్మాన్ అఘా 15 బంతుల్లో 9 పరుగులు.. తయ్యబ్ తాహీర్ 29 బంతుల్లో 13 పరుగులే చేయగలిగారు. లోయర్ ఆర్డర్ లో ఫహీమ్ అష్రాఫ్, నజీమ్ షా పోరాడి హాఫ్ సెంచరీలు చేయడంతో పాకిస్థాన్ ఘోర ఓటమి నుంచి బయటపడింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 292 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ 208పరుగులకు ఆలౌట్ అయింది. ఈ విజయంతో న్యూజి లాండ్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 3 మ్యాచ్ ల వన్డే సిరీస్ ను 2-0 తేడాతో గెలుచుకుంది.

# రాజస్థాన్ రాయల్స్‌కు తీపి కబురు... సంజూ శాంసన్‌కు లైన్ క్లియర్

- ఐపీఎల్ కు ముందు సంజూ కుడి చేతి చూపుడు వేలికి గాయం
- గత 3 మ్యాచ్‌లలో కేవలం బ్యాటింగ్ మాత్రమే చేసిన వైనం
- తాజాగా ఫిట్‌నెస్ టెస్టుల్ని క్లియర్ చేయడంతో ఎన్‌సీఏ నుంచి గ్రీన్ సిగ్నల్
- వికెట్ కీపింగ్, కెప్టెన్సీ బాధ్యతల్ని చేపట్టేందుకు సంజూకు లైన్ క్లియర్




**హైదరాబాద్ పెన్ పవర్:** సంజూ శాంసన్ తిరిగి రాజస్థాన్ రాయల్స్ (ఆర్‌ఆర్) కెప్టెన్‌గా మైదానంలోకి అడుగుపెట్టనున్నాడు. వికెట్ కీపింగ్, కెప్టెన్సీ బాధ్యతల్ని స్వీకరించేందుకు ఆయనకు బీసీసీఐ ఆమోదం తెలిపింది. ఈ ఏడాది ఐపీఎల్ కు ముందు కుడి చేతి చూపుడు వేలికి గాయం కావడంతో గత మూడు మ్యాచ్‌లలో సంజూ కేవలం బ్యాటింగ్‌కు మాత్రమే వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఫిట్‌నెస్ టెస్టుల్ని క్లియర్ చేయడంతో బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో వికెట్ కీపింగ్, కెప్టెన్సీ బాధ్యతల్ని చేపట్టేందుకు సంజూకు లైన్ క్లియర్ అయింది. కాగా, సంజూ శాంసన్ స్థానంలో గత మూడు మ్యాచ్‌లకు యువ ఆటగాడు రియాన్ పరాగ్ సారథ్య బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో రాజస్థాన్ ఒకటి గెలవగా, మరో రెండింటిలో పరాజయం పాలైంది.

# డ్రాగన్ బ్యూటీ క్రేజ్ తగ్గట్టుగానే..!

ఎన్ని సినిమాలు చేశామన్నది కాదు ఎప్పుడు పాపులర్ అయ్యామన్నది ముఖ్యం అన్నట్టుగా ఇండస్ట్రీకి వచ్చి ఎన్నాళ్లయ్యింది అన్నది కాదు. ఎప్పుడు క్రేజ్ తెచ్చుకున్నాం అన్నది హీరోయిన్స్ కి లెక్క ఉంటుంది. అలా చేస్తున్న సినిమాలతో సినిమా సినిమాకు తమ రేంజ్ పెంచుకునే వారిలో చాలామంది భామలు ఉండగా వారిలో కొత్తగా డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్ చేరింది. ప్రదీప్ రంగనాథన్ తో డ్రాగన్ సినిమాలో అమ్మడు నటించగా ఆ సినిమాతో సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది. ఐతే ఈ సినిమాలో ఆమె పర్ఫార్మెన్స్ కి అదిరిపోయే మార్కులు పడ్డాయి. డ్రాగన్ ముందు వరకు కయదు రేంజ్ వేరు. ఆ సినిమా రిలీజ్ అయ్యాక కయదు లెవెల్ మారిపోయింది. డ్రాగన్ హిట్ తో యూత్ లో కయదుకి సూపర్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఐతే డ్రాగన్ బ్యూటీ తన పాపులారిటీకి తగినట్టుగానే ప్లానింగ్ చేస్తుంది. ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. జాతిరత్నాలు సినిమా డైరెక్టర్, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరో కాబట్టి ఈ సినిమా తప్పనిసరిగా కయదుకి మంచి హిట్ ఇస్తుందని నమ్ముతున్నారు. ఇదిలాఉంటే అమ్మడు సోషల్ మీడియా లో కూడా సందడి చేస్తుంది. ఆడియన్స్ లో తనకు వచ్చిన ఈ ఐడెంటిటీని మరింత పెంచుకునేలా చేస్తుంది కయదు లోహార్. అమ్మడు ఇలా ఫోటో షేర్ చేస్తే చాలు అలా వైరల్ అయిపోతున్నాయి. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ అయితే కయదు అంటే చాలా క్రేజీగా ఉన్నారు. ఆల్రెడీ కయదు టాలెంట్ చూసే శ్రీవిష్ణు అల్లూరి సినిమాకు ఆమెకు తీసుకున్నాడు. కానీ ఆ సినిమా వర్క్ అవుట్ కాకపోవడంతో ఆమెను ఎవరు పట్టించుకోలేదు. డ్రాగన్ సినిమా సక్సెస్ తర్వాత శ్రీవిష్ణు అల్లూరి సినిమా వీడియోస్ ట్రెండ్ అయ్యాయంటే కయదుకి తెలుగులో ఉన్న ఫాలోయింగ్ ఎలాంటిదో అర్ధం చేసుకోవచ్చు. ఐతే పాపులారిటీ అందరికీ వస్తుంది కానీ దాన్ని సక్సెస్ ఫుల్ కెరీర్ గా మలచుకోవడంలోనే కథానాయికల క్లవర్ నెస్ ఆధారపడి ఉంటుంది. అందుకే కయదు కూడా మంచి ప్లానింగ్ తోనే సినిమాలు చేస్తున్నట్టు తెలుస్తుంది. మరి తెలుగులో అమ్మడికి వచ్చిన ఈ క్రేజ్ తో స్టార్ హీరోయిన్ రేంజ్ కి వెళ్లేలా తన సినిమాల సెలక్షన్ ఉంటుందా లేదా అన్నది చూడాలి.





అనన్య నాగల్లా తన అద్భుతమైన హెూలీ లుక్‌ను పంచుకుంది



మీనాక్షి చౌదరి పింక్ చీర మరియు అధునాతన ఆభరణాలలో స్టన్స్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com